జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 86 | హైదరాబాద్, జనవరి 17 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# దేశం గర్విస్తోంది..

## ఏడాది కోవిడ్ వ్యాక్సినేషన్‌పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ: దేశంలో కరోనా కట్టడికి వ్యాక్సినేషన్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. వ్యాక్సినేషన్ డ్రైవ్‌లో భారత్ మరో ఘనతను సాధించింది. కోవిడ్-19 మహమ్మారికి వ్యతిరేకంగా వ్యాక్సిన్ ప్రారంభించి నేటికి ఏడాది పూర్తయింది. వ్యాక్సినేషన్ ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ ప్రక్రియతో సంబంధం ఉన్న ప్రతిఒక్కరిని ప్రధాని మోదీ ప్రశంసించారు. శాస్త్రవేత్తలు, వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఫ్రంట్‌లైన్ వర్కర్స్‌ను అభినందించారు. కరోనా మహమ్మారిపై పోరాటానికి వ్యాక్సినేషన్ గొప్ప బలాన్ని ఇచ్చిందని.. జీవితాలను, జీవనోపాధిని రక్షించడంలో కీలక పాత్ర పోషించిందని ఈ మేరకు ట్విట్ చేశారు. టీకా కార్యక్రమానికి ఏడాది పూర్తయింది. దీనితో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నాను. కోవిడ్-19 మహమ్మారిపై పోరాటానికి టీకా కార్యక్రమం గొప్ప బలాన్ని ఇచ్చింది. ప్రాణాలను రక్షించడానికి, జీవనోపాధిని కాపాడటానికి ఇది దోహదపడింది.. అంటూ మోదీ పేర్కొన్నారు. వైద్యులు, నర్సులు, హెల్త్‌కేర్ వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు ఈ సంక్షోభ సమయంలో నిర్వహించిన పాత్ర అసాధారణమైనదని.. ప్రశంసించారు. వీరంతా అసాధారణ సేవలు అందించారని ప్రధాని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు టీకా అందిస్తున్న దృశ్యాలు, హెల్త్‌కేర్ వర్కర్స్ టీకాలను అక్కడికి తీసుకెళ్తున్న దృశ్యాలు మన మనసులు, హృదయాలు గర్వంతో నిండిపోయేలా చేశాయని తెలిపారు. మహమ్మారి మొదటిసారిగా వచ్చినప్పుడు వైరస్ గురించి పెద్దగా తెలియదన్నారు. అయినప్పటికీ మన శాస్త్రవేత్తలు, ఆవిష్కణకర్తలు వ్యాక్సిన్‌లను అభివృద్ధి చేయడంలో మునిగిపోయారని మోదీ అన్నారు. వ్యాక్సిన్‌ల ద్వారా మహమ్మారిని ఎదుర్కోవడంలో సహకరించినందుకు భారతదేశం గర్విస్తోంది.. (మిగతా 2లో..)

# సొంత గూటికి డీఎస్..!

## సోనియా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్న ఎంపీ..



హైదరాబాద్: టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు డీ శ్రీనివాస్ (డీఎస్) సొంత గూటికి చేరబోతున్నారు. గత కొంతకాలం నుంచి టీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న డీఎస్ కాంగ్రెస్‌లో చేరేందుకు ముహూర్తం కూడా ఖరారు చేసుకున్నారు. ఈనెల 24న అధినేత సోనియాగాంధీ సమక్షంలో డీఎస్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. గత కొంతకాలంగా ఎంపీ డీ శ్రీనివాస్ టీఆర్ఎస్‌లో ఇమడలేకపోతున్నారనే ప్రచారం జరుగుతోంది. (మిగతా 2లో..)

# తెలంగాణలో పంజా విసురుతున్న కరోనా..



హైదరాబాద్ : తెలంగాణలో కరోనా పంజా విసురుతోంది. మళ్లీ పాజిటివ్ కేసులు పెరిగిపోతున్నాయి. ఒక వైపు కొత్త వేరియంట్, మరోవైపు కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదు అవుతుండటంతో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మళ్లీ కఠినమైన ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

ఇక విద్యాసంస్థలకు ఈనెల 30వ తేదీ వరకు సెలవులు పొడిగించిన ప్రభుత్వం.. రాష్ట్ర వ్యాప్తంగా కఠిన ఆంక్షలు విధించేందుకు రెడీ అవుతోంది. ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్‌లో అధికారులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కోవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా ఆంక్షలు విధించే అవకాశం కనిపిస్తోంది. ఈ సమావేశంలో రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై చర్చించనున్నారు. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి ప్రకటించనున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్. ఇక రాష్ట్రంలో కొత్తగా 1963 పాజిటివ్ కేసులు నమోదు కాగా, ముగ్గురు మృతి చెందారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 7,07,162 పాజిటివ్ కేసులు నమోదు కాగా, 4,054 మంది కరోనాతో మృతి చెందారు. ఇక నిన్న కరోనా నుంచి 1620 మంది కోలుకోగా, 22,017 కేసులు యాక్టివ్‌గా ఉన్నట్లు తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. జీహెచ్ఎంసీ పరిధిలో కొత్తగా 1075 కేసులు నమోదయ్యాయి.



## ఎంఎంటీఎస్ ప్రయాణికులకు అలర్ట్..

### పలు మార్గాల్లో రైళ్లు రద్దు..

హైదరాబాద్: హైదరాబాద్ నగరవాసులకు ముఖ్య సూచన. ఎంఎంటీఎస్ రైల్వే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే కీలక ప్రకటన చేసింది. నగరంలో లోకల్ ట్రైన్స్(ఎంఎంటీఎస్) సేవలను రద్దు చేసినట్లు వెల్లడించింది. నగరంలోని ట్రాక్స్ నిర్వహణ పనులు చేపట్టిన నేపథ్యంలో ఎంఎంటీఎస్ సేవలను మరో రోజు పాటు రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ఇప్పటికే 15,16 తేదీల్లో రద్దు చేసిన సేవలను మరో రోజుకు పొడిగించారు. ట్రాక్ మెయింటనెన్స్ పనుల నేపథ్యంలో ఈనెల 17వ తేదీన పలు మార్గాల్లో రైళ్లను రద్దు చేసినట్లుగా రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. లింగంపల్లి-నాంపల్లి రూట్‌లో9 సర్వీసులు, నాంపల్లి-లింగంపల్లి వైపు9, ఫలక్‌నుమా-లింగంపల్లిలో 8, లింగంపల్లి-ఫలక్‌నుమా వైపు 8, సికింద్రాబాద్-లింగంపల్లి మార్గంలో 1, లింగంపల్లి-సికింద్రాబాద్ రూట్‌లో 1 సర్వీసును రద్దు చేసినట్లుగా ప్రకటనలో తెలిపారు.

# విద్యాసంస్థలకు 30 వరకు సెలవు

## రోజులను పొడిగించిన రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్ 16 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలకు సెలవు రోజులను ఈ నెల 30 వరకు పొడిగించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ప్రభుత్వం జనవరి 16వ తేదీ వరకు విద్యాసంస్థలకు సెలవులను ప్రకటించిన సంగతి తెలిసిందే. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు పల్లెలకు బయలుదేరారు. ప్రస్తుతం రాష్ట్రంలో కోవిడ్ విజృంభిస్తున్న కారణంగా తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ జనవరి 16 వ తేదీన విడుదల చేసిన జి.వొ.ఆర్.టి.నెం.4 ప్రకారం ఈనెల అంటే జనవరి 30 వ తేదీ వరకు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మాస్క్ ధరించడం భౌతిక దూరం పాటించడం చేతులను ఎప్పటికప్పుడు శుభ్ర పరచు కోవడం లాంటి విషయాలను జాగ్రత్తలు పాటించి కరోనా వైరస్ వ్యాప్తి జరగకుండా చూడాలని ప్రభుత్వం సూచించింది.

# మిర్చి రైతులను నిండా ముంచిన అకాల వర్షాలు..

## కళ్లెదుటే కొట్టుకుపోయిన పంట..



వరంగల్ : వరంగల్ జిల్లాలోని మిర్చి రైతులను నీడలా వెంటాడుతున్నాడు వరుణుడు. వడగండ్ల వానలు కురిపిస్తూ వారి ఆశలను సమాధి చేస్తున్నాడు. తాజాగా శుక్రవారం రాత్రి మరోసారి భారీ వర్షం కురిసింది. దీంతో ములుగు జిల్లాలో సాగు చేసిన మిర్చి పంట మొత్తం పూర్తిగా వర్షార్పణమైంది. జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం, మంగపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండలాల్లో సాగు చేసిన మిర్చి పంట పూర్తిగా తుడిచిపెట్టుకు పోయింది. కాగా ఏటూరునాగారం, వెంకటాపురంలో కళ్లాల్లో ఆరబోసిన మిర్చి వర్షపు నీటిలో కొట్టుకు పోవడం చూసి అక్కడి అన్నదాతలు బోరున విలపించారు. ఈ సందర్భంగా చీరెలు, వలలు అడ్డంపెట్టి వరదల్లో కొట్టుకుపోతున్న మిర్చి పంటను కాపాడుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు.

మరో మూడు రోజుల పాటు..

కాగాతెలంగాణలో అకాల వర్షాలు మరోసారి రైతులను నిండా ముంచుతున్నాయి. (మిగతా 2లో..)


స్నేహా
గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్
www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేడ్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేడ్కరిజం. అంబేడ్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రోడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్
www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

# అరవిందబాబుపై దాడి చేసిన పోలీసులను శిక్షించాలి

◆ రాళ్లతో దాడి చేసిన వైసిపి వర్గీయులపై హత్యాయత్నం కేసు పెట్టాలి
◆ టీడీపీ నేతల డిమాండ్





నరసరావుపేట. ప్రజాపాలన : టిడిపి కార్యకర్తల అక్రమ అరెస్టుకు నిరసనగా నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆధ్వర్యంలో శాంతియుతంగా ఆందోళన కార్యక్రమం చేపడుతుంటే వైసీపీకి ఊడిగం చేసే కొందరు పోలీసులు జూన్ ప్రదర్శిస్తూ అరవింద బాబు పై బూట్ కాలితో తన్ని గాయపరచడమే కాక టిడిపి కార్యకర్తలపై లాఠీచార్జి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని నరసరావుపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ మంత్రులు కొల్లు రవీంద్రలు డిమాండ్ చేశారు. అరవింద బాబు పై పోలీస్ దాడిని నిరసిస్తూ ఆదివారం చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక శక్తులు పెట్రేగి పోతున్నాయని ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన పోలీసులే వైసిపి నేతలకు ఊడిగం చేస్తూ దౌర్జన్యాలు దాడులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. డాక్టర్ అరవింద బాబుపై దాడి చేయడమే కాకుండా ఆస్పత్రికి తరలిస్తుండగా అంబులెన్స్ పై వైసిపి శక్తులు రాళ్లతో దాడి చేయడం అమానుషమని దుర్మార్గులను గుర్తించి హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జొన్నలగడ్డ గ్రామంలో వైఎస్సార్ విగ్రహం మాయం విషయం ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి తెలుసునని స్క్రీన్ ప్లే దర్శకత్వం అతనేనని వైఎస్ఆర్ విగ్రహం ఎక్కడ ఉందో ఎమ్మెల్యేకి తెలుసునని వారు ఎద్దేవా చేశారు. కావాలనే కులాల మధ్య ,పార్టీల మధ్య చిచ్చు పెట్టేందుకు విగ్రహం తొలగింపుకు కారకులు ఎవరనేది తెలిసి కూడా పోలీసులు మీనమేషాలు లెక్కిస్తూ టీడీపీ కార్యకర్తలపై అక్రమ అరెస్టులకు పాల్పడడం, నిరసనకారులపై లాఠీ ఛార్జ్, డాక్టర్ చదలవాడ పై బూట్ కాలుతో దాడి దుర్మార్గమని ఎందుకు సమాధానం చెప్పాలని నిలదీశారు. రాష్ట్రంలో కక్ష సాధింపు చర్యలు పెరిగాయని, పోలీసుల సమక్షంలోనే వైసిపి శ్రేణులు దౌర్జన్యాలు దాడిలో పాల్పడుతుంటే ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం దారుణమన్నారు. నరసరావుపేట జనవరిలో జరిగిన సంఘటనపై న్యాయ విచారణ చేపట్టి దాడికి పాల్పడ్డారు పోలీస్ అధికారులపై, అంబులెన్స్ పై రాళ్లతో దాడి చేసిన వైసీపీ గుండెలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఘనంగా మాయావతి 66వ జన్మదిన వేడుకలు

ఇబ్రహీంపట్నం జనవరి 15 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు గ్యార మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించము. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిదులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గ్యార జగన్ , జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ ఇంచార్జి పల్లాటి రాములు , అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ధార యాదగిరి , ప్రధాన కార్యదర్శి బోల్ల గణేష్ ముదిరాజ్ , కోశాధికారి కంబాలపల్లి శాంత గారు, %దీజట% కన్వీనర్ మంతపురం లోకేష్ , హనుమాండ్ల కృష్ణయ్య కొండ్రు రఘుపతి, అబ్దుల్లాపూర్ మెట్ మండల కన్వీనర్ బంగారి మైసయ్య , మంచాల మండల కన్వినర్ సింగారం సుధాకర్ , యాచారాం మండల కన్వినర్ గోరటి కుమార్ గారు, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వద్దిగల్ల బాబు , పెద్దఅంబర్ పెట్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నల్ల పరమేష్ , ప్రధాన కార్యదర్శి యాంజల ప్రహ్లాద్ , ఆదీభట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు అంజయ్య , ఎర్పుల జంగయ్య , పట్నం రమేష్ కురుమ , సైదులు , కంబాలపల్లి కిషన్ , గణేష్ , అంగద్ , ఈశ్వర్ ,రాజు , శ్రీను మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విచారణ చేస్తే నిజాలు బయట పడతాయనే అభద్రతా భావంతో అసత్య ప్రచారాలు..

### శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



శాంతియుతంగా నిరసన తెలుపుతన్న తమపై పోలీసులు దాడి చేశారని టీడీపీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2009లో జొన్నలగడ్డలో దివంగత నేత ప్రియతమ నాయకుడు డా. వైఎస్ఆర్ విగ్రహ ఏర్పాటు చేసిన విషయాన్ని పునరుద్ఘాటించారు. నల్లపటి చంద్ర శేఖర్ కూడా అప్పుడు తమతో ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలు లేనప్పుడు పిరుకి పందల్లా కొందరు దుండగులు వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించారు. ఘటన జరిగినప్పటి నుంచి ఇప్పటి వరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్న విషయాన్ని తెలిపారు. 20 మందిని అనుమానితులుగా పేర్కొంటే సీసీటీవి ఫుటేజ్ ఆధారంగా ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారని వివరించారు. దీనిపై అరవిందబాబు ఇవాళ సాయంత్రం ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విచారణ కోసం అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేయాలని డిమాండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు. పోలీసులు విచారణ చేయకూడదా అని నిలదీశారు. అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేయాలని ఉదయం టీడీపీ నేతలు, లాయర్లు స్టేషన్లకి వెళ్తే పోలీసులు కూడా వారికి వివరంగా ప్రతి విషయాన్ని తెలిపారని అన్నారు. 15 ఏళ్లుగా ప్రశాంతంగా ఉన్న నరసరావుపేటను పండుగ వేళ చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఎన్టీఆర్ విగ్రహానికి గీత కూడా పడకుండా వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించడం చాలా బాధ కలిగించిందని అన్నారు. వైఎస్ఆర్ తమకు దేవుడని అభివర్ణించాడు. మనిషిగా చనిపోయినా పేదవారి గుండెల్లో దేవుడిగా కొలువైన వ్యక్తి వైఎన్ఆర్ గారని అన్నారు. పోలీసుల విచారణ చేస్తే నిజాలు బయటపడతాయనే అభద్రతా భావంతో ఇవాళ టీడీపీ నేతలు దర్నాలకు దిగుతున్నారని విమర్శించారు. పండుగ వేళ ప్రయాణికుల ఇబ్బందులను కూడా పట్టించుకోకుండా జాతీయ రహదారిపై ధర్నా చేశారు. పోలీసులు ఎంత నచ్చజెప్పినా వినకుండా గోల చేశారని, జొన్నలగడ్డ నుంచి అరవింద బాబుని తరలించే ప్రయత్నం పోలీసులు చేయగా దొంగ నాటకం మొదలు పెట్టారని అన్నారు. పోలీసులు తన్నడం వల్ల స్పృహ తప్పారు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. పోలీసులు తన్నిన వీడియో ఉంటే బయట పెట్టాలని డిమాండ్ చేశారు. జొన్నలగడ్డ నుంచి వివేకానంద హాస్పిటల్ వెళ్ళే వరకు సాగిన హైడ్రామా సరిగ్గా హిట్ కాలేదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అందుకే వివేకానంద హాస్పటల్ లో బెడ్ మీద పడుకొని సింపతీ కోసం ఆరాటపడుతున్నారని అన్నారు. ఈసిజి రిపోర్ట్ లలో నార్మల్ గానే ఆరోగ్య పరిస్థితి ఉందని అది కూడా తెలుసుకోకుండా జీవీ అంజనేయులు లాంటి వ్యక్తులు బుర్ర లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. చంద్రబాబు మాచర్ల పర్యటన నేపథ్యంలో బాబు కాన్వాయ్ అరవింద్ బాబు కాలు మీదకు ఎక్కిందంటు ప్రచారం చేసిన పచ్చ పార్టీ నేతలు... అరవింద బాబు కొద్దిసేపటికే చంద్రయ్య పాడే ఎలా మేశారని నిలదీశారు. నల్లపాటి చంద్రశేఖర్ లాంటి వ్యక్తిపై నాడు దాడి జరిగితే కాపాడింది వైసీపీ అన్నారు. నాడు కేబుల్ టీవీపై దాడి చేస్తే తమ కారు అద్దాలు సైతం పగిలినా వెనక్కి తగ్గకుండా నిలబడ్డామని నాటి పరిస్థితులను వివరించారు. చంద్రబాబు నాయుడితో పాటు అరవింద బాబు, ఆయన అనుచర గణం పన్నే కుయుక్తులు ఇక్కడ చెల్లవని హెచ్చరించారు. పల్నాడులో చిచ్చులు పెట్టి లబ్ధి పొందాలని చూస్తే ఎంతటి వారినైనా వదిలేదని లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎన్ఆర్సీపి నాయకులు పాల్గొన్నారు.

## సొంత గూటికి డీఎస్..

(మొదటి పేజీ తరువాయి)

వాస్తవానికి ఆయన రాజకీయంగా కాంగ్రెస్ పార్టీతోనే ఎదిగారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం ఆయన టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ తర్వాత పార్టీ డీఎస్‌ను రాజ్యసభకు పంపించింది. అయితే కొంత కాలానికే సీఎం కేసీఆర్‌కు, డీఎస్ మధ్య దూరం పెరిగిపోయింది. దీంతో ఆయన ఈ విషయాన్ని పలుమార్లు బహటంగానే వెల్లడించారు. కాగా.. ఇటీవల డీఎస్ అనారోగ్యం బారిన పడటంతో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కుసుమ్ కుమార్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. అప్పటినుంచి ఆయన కాంగ్రెస్‌లో చేరనున్నారన్న ప్రచారం ఊపందుకుంది. కాగా.. డీఎస్ పెద్ద కుమారుడు సంజయ్ ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే.

## దేశం గర్విస్తోంది..

(మొదటి పేజీ తరువాయి)

అంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. కాగా.. వ్యాక్సినేషన్ డ్రైవ్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా.. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ట్విట్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ఇది సాధ్యమైందంటూ ట్విట్ చేశారు. దేశ జనాభాలో దాదాపు 92 శాతం మంది టీకాలు పొందారంటూ పేర్కొన్నారు. దాదాపు 156 కోట్ల మందికి టీకాలు ఇచ్చినట్లు తెలిపారు.

## మిర్చి రైతులను నిండా ముంచిన అకాల వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు రైతులకు నష్టాలు మిగిల్చాయి. వరంగల్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలు అన్నదాతలకు తీరని ఆవేదనను మిగుల్చుతున్నాయి. వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో వడగళ్ల వాన రైతులకు కడగండ్లు మిగిల్చింది. మిర్చితో పాటు మొక్కజొన్న పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. కాగా తెలంగాణలో మరో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని, అక్కడక్కడా భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

# విచారణ చేస్తే నిజాలు బయటపడతాయి



నరసరావుపేట. ప్రజాపాలన :విచారణ చేస్తే నిజాలు బయట పడతాయనే అభద్రతా భావంతో అసత్య ప్రచారాలు.. పోలీసులు తన్నిన వీడియోలు ఉంటే బయటపెట్టండి, పోలీసులను విచారణ కూడా చేయకుండా అడ్డుకునే వైనం చేస్తున్న అరవింద బాబు అని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివానరెడ్డి అన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతన్న తమపై పోలీసులు దాడి చేశారని టీడీపీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2009లో జొన్నలగడ్డలో దివంగత నేత ప్రియతమ నాయకుడు డా. వైఎస్ఆర్ విగ్రహ ఏర్పాటు చేసిన విషయాన్ని పునరుద్ఘాటించారు. నల్లపటి చంద్ర శేఖర్ కూడా అప్పుడు తమతో ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలు లేనప్పుడు పిరుకిపందల్లా కొందరు దుండగులు వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించారు. ఘటన జరిగినప్పటి నుంచి ఇప్పటి వరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్న విషయాన్ని తెలిపారు. 20 మందిని అనుమానితులుగా పేర్కొంటే సీసీటీవి ఫుటేజ్ ఆధారంగా ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారని వివరించారు. దీనిపై అరవిందబాబు ఇవాళ సాయంత్రం ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విచారణ కోసం అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేయాలని డిమాండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు. పోలీసులు విచారణ చేయకూడదా అని నిలదీశారు. అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేయాలని ఉదయం టీడీపీ నేతలు, లాయర్లు స్టేషన్లకి వెళ్తే పోలీసులు కూడా వారికి వివరంగా ప్రతి విషయాన్ని తెలిపారని అన్నారు. 15 ఏళ్లుగా ప్రశాంతంగా ఉన్న నరసరావుపేటను పండుగ వేళ చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఎన్టీఆర్ విగ్రహానికి గీత కూడా పడకుండా వైఎస్ఆర్ విగ్రహన్ని తొలగించడం చాలా బాధ కలిగించిందని అన్నారు. వైఎస్ఆర్ తమకు దేవుడని అభివర్ణించాడు. మనిషిగా చనిపోయినా పేదవారి గుండెల్లో దేవుడిగా కొలువైన వ్యక్తి వైఎస్ఆర్ గారని అన్నారు. పోలీసుల విచారణ చేస్తే నిజాలు బయటపడతాయనే అభద్రతా భావంతో ఇవాళ టీడీపీ నేతలు దర్నాలకు దిగుతున్నారని విమర్శించారు. పండుగ వేళ ప్రయాణికుల ఇబ్బందులను కూడా పట్టించుకోకుండా జాతీయ రహదారిపై ధర్నా చేశారు. పోలీసులు ఎంత నచ్చజెప్పినా వినకుండా గోల చేశారని, జొన్నలగడ్డ నుంచి అరవింద బాబుని తరలించే ప్రయత్నం పోలీసులు చేయగా దొంగ నాటకం మొదలు పెట్టారని అన్నారు. పోలీసులు తన్నడం వల్ల స్పృహ తప్పారు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. పోలీసులు తన్నిన వీడియో ఉంటే బయట పెట్టాలని డిమాండ్ చేశారు. జొన్నలగడ్డ నుంచి వివేకానంద హాస్పిటల్ వెళ్ళే వరకు సాగిన హైడ్రామా సరిగ్గా హిట్ కాలేదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అందుకే వివేకానంద హాస్పటల్ లో బెడ్ మీద పడుకొని సింపతీ కోసం ఆరాటపడుతున్నారని అన్నారు. ఈసిజి రిపోర్ట్ లలో నార్మల్ గానే ఆరోగ్య పరిస్థితి ఉందని అది కూడా తెలుసుకోకుండా జీవీ అంజనేయులు లాంటి వ్యక్తులు బుర్ర లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. చంద్రబాబు మాచర్ల పర్యటన నేపథ్యంలో బాబు కాన్వాయ్ అరవింద్ బాబు కాలు మీదకు ఎక్కిందంటు ప్రచారం చేసిన పచ్చ పార్టీ నేతలు... అరవింద బాబు కొద్దిసేపటికే చంద్రయ్య పాడే ఎలా మేశారని నిలదీశారు.

## ఈర్ష కు పరాకాష్ట.....







### పంట మొత్తం అగ్నికి ఆహుతి

వీర్లపల్లి : వీర్లపల్లి గ్రామంలో పిల్లోడి రామయ్య కంది పంటను కాల్చివేసిన పిల్లోడి.పెద్ద లక్ష్మయ్య వీర్లపల్లీ గ్రామంలో పిల్లోడి రామయ్య పంటపొలంలో కంది పంట సాగు చేసుకున్నారు సుమారుగా 22 క్వింటాలు ఆవుతాయి అని అంచనా అది తట్టుకోలే ని చిన్ననాన్న కుమారుడు పిల్లోడి పెద్ద లక్ష్మయ్య పిల్లోడి రామయ్య పొలంలోకి వెళ్ళి కంది పంటను డ్రిప్ 80000 రూపాయలు విలువ కలిగిన పైపులను కాల్చివేశాడు తద్వారా పిల్లోడి రామయ్య కంది పంట మొత్తం అగ్నికి ఆహుతి అవడంతో పిల్లోడి రామయ్య కన్నీరుమున్నీరుగా విలపించాడు ఇది చూసిన పలువురు రైతులు కంటతడి పెట్టారు

# గ్రామీణ ప్రాంత మహిళలకు బహుమతులు ప్రధానం



రాజ పాలెం . ప్రజా పాలన : మన ప్రియతమ నేత, శాసనసభ్యులు అంబటి రాంబాబులి ఆధ్వర్యంలో సాంప్రదాయ పద్ధతిలో గ్రామగ్రామాన జరిగిన వైయస్సార్ గ్రామీణ ముగ్గుల పోటీలలో పాల్గొన్నటువంటి ప్రతి యొక్క మహిళలకు ఒక గిఫ్ట్ ఇవ్వాలని బహుమతులను అందజేశారు. ఆదివారం రాజుపాలెం మండలం అంచుల వారి పాలెం గ్రామం లోని ప్రతి ఒక్క వార్డు లొ మొత్తం 267 మంది మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు ఎమ్మెల్యే అంబటి రాంబాబు పంపిన గిఫ్ట్ లను అందించిన లిసర్పంచ్ అంచుల రామాంజనేయులులి ,వైస్ ఎంపీపీ హరి సూరమ్మ నాగేశ్వరరావు , వేపూరి స్వామి శంకర్రావు , వైస్ సర్పంచ్ గలబా ధనలక్ష్మి , విద్యా కమిటీ ఛైర్మన్ తోట శ్రీకాంత్. పంచాయతీ వార్డు సభ్యులు డబ్బారి అయ్యిరైయ్య, కడియం వెంకట నర్సమ్మ, బశివల లక్ష్మి, కడియం నాగేంద్ర , అంచుల మణికంఠ, అంచుల విజయ్ బాబు మరియు బసివాల ఆదినారాయణ, గలబ బుల్లి బాబు,డబ్బారి సంజీవ, అంచుల శ్రీహరి,తవితి భాస్కర్, కడియం పుల్లయ్య, అంచుల రామారావు, అంచుల రామయ్య, అంచుల బ్రహ్మం, అంచుల పుల్లయ్య, అంచుల స్వామి, అంచుల ముసలయ్య, రుసుం బుల్లి బాబు, అంచుల శ్రీను, అంచుల పవన్, బస్వల రామకృష్ణ, గలభ రమణారావు, అంచుల రాఘవ,తోట పుల్లయ్య,డాక్టర్ శ్రీను, నీలం వెంకటప్పయ్య, నీలం వీర రాఘవులు, అంచుల మంగయ్య, అంచుల తిరుపతి రావు, రాజనాల గోపి, రాజనాల నవీన్ . వాలంటీర్స్ అంచుల నాగరాజు, వేపూరి నాగేశ్వరరావు, తోట శ్రీలక్ష్మి, గలభ శ్రీలత,గలభ లక్ష్మి తిరుపతమ్మ, భవిరిసెట్టి తిరుపతయ్య,గలభ నారాయణ స్వామి మరియు తదితరులు పాల్గున్నారు. ఈ సందర్భంగా మహిళలు అందరూ శాసన సభ్యులు అంబటి రాంబాబు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

**Phule Ambedkar Rajyadhikara Samithi (PARS)**

**Committees to be formed**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 | State | AP & TS | | | | 2 |
| 2 | PC | AP+TS | 25 | + | 17 | 42 |
| 3 | MLA | AP+TS | 175 | + | 119 | 294 |
| 4 | ZP | AP+TS | 13 | + | 33 | 46 |
| 5 | MPP | AP+TS | 676 | + | 584 | 1260 |
| 6 | ZPTC | AP+TS | 515 | + | 534 | 1049 |
| 7 | MPTC | AP+TS | 7220 | + | 5816 | 13036 |
| 8 | Municipality | AP+TS | | | | 79 |
| 9 | Municipal ward | AP+TS | | | | 2122 |
| 10 | Corporations | AP+TS | | | | 17 |
| 11 | Corporators | AP+TS | | | | 929 |
| 12 | Urban Local Body | AP+TS | | | | 126 |
| 13 | Nagara Panchayathi | AP+TS | | | | 30 |
| | | | TOTAL | | | 19032 |
| 14 | Grama Panchayathi | AP+TS | 21843 | | | |

# జై భీమ్

బహుజన రాజ్యాధికార సాధన కొరకు మీరు ముందుకు వచ్చినందుకు ధన్యవాదములు. ఈ ఆశయ సాధన కొరకు మిమ్మల్ని నియమించడం జరిగింది. తెలంగాణ ,ఏపీ ,రాష్ట్రాలలో సుమారుగా 19,000 మందిని నాయకులుగా గుర్తించి నామినేట్ చేయవచ్చు . దయచేసి ప్రతి ఒక్కరు మీకు తెలిసిన వారిని ఈ దిగువ తెలిపిన టేబుల్ ప్రకారం పోస్ట్ కి ఒక్కొక్కరు చొప్పున నామినేట్ చేయాల్సిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను .

2022 should be our year

**శివ భాగ్య రావు బహుజన**
**నేషనల్ కన్వీనర్**
**పూలే అంబెడ్కర్ రాజ్యాధికార సమితి**
**జై పూలే జై భారత్**

**పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి**

# జై భీం

బహుజన రాజ్యాధికారం కోరుకునే మిత్రులందరికీ ప్రతిరోజు సామాజిక సమస్యలు ఎదురవుతూనే ఉంటాయి. ఇలాంటి సమస్యల మీద మనం పోరాడుతూ ఉంటే బహుజన రాజ్యాధికారం కోసం పోరాడే శక్తిని కోల్పోతాం . బహుజన రాజ్యాధికారం వస్తే సమస్యలన్నిటికీ పరిష్కారం దొరుకుతుంది. అందువల్ల బహుజన రాజ్యాధికారం కోరుకునే ప్రతి బహుజనుడు, రెండు సంవత్సరాలు బహుజన రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా పెట్టుకుని పని చేయాలి. బహుజన రాజ్యాధికారం సాధిద్దాం – బహుజన సమస్యలను బొంద పెడదాం – పూలే – అంబేడ్కర్ కోరుకున్న సమన్యాయం తీసుకొద్దాం

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఒక (స్వచ్ఛంద సంస్థ). ఇందులో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగస్తులు, సామాజిక – రాజకీయ కార్యకర్తలు సభ్యులుగా చేరవచ్చు. www.puleambedkar rajyadhi karasamithi.com

సభ్యులుగా చేరి బహుజన రాజ్యాధికారానికి మద్దతివ్వండి

బహుజన రాజ్యాధికార సాధన కోసం పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి రెండు రకాల స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేస్తుంది.

1 సామాజిక రాజకీయ మార్పు కోసం రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో గల 47 జిల్లా పరిషత్, 1260 మండల పరిషత్, 1049 జెడ్పిటీసీ, 13036 ఎంపిటీసీ, 294 అసెంబ్లీ, 42 పార్లమెంట్స్, రాష్ట్ర స్థాయిల్లో %ూూ=ూ% కమిటీల నిర్మాణం.

2 సామాజిక రాజకీయ మార్పు కోసం మద్దతునిచ్చేనందుకు జిల్లా పరిషత్, మండల పరిషత్, అసెంబ్లీ, పార్లమెంట్, రాష్ట్ర స్థాయిల్లో సామాజిక ఏ సోషల్ ఆర్గనైజేషన్స్ నిర్మాణం . వీటిని %ూూ=ూ% అనుబంధ సంఘాలుగా నిర్మిస్తున్నాం.

1 అభ్యుదయవాదులు సంఘం
2స్త్రీల సంఘం
3యువజన సంఘం
4 రిటైర్డ్ ఉద్యోగుల సంఘం
5 ఎన్జీవోల సంఘం
6కార్మికుల సంఘం
7 డాక్టర్ సంఘం
8 లాయర్ల సంఘం
9 ఇంజనీర్ సంఘం
10.ఉద్యోగస్తుల సంఘం
11.రిటైర్డ్ టీచర్స్ సంఘం
12.ఆటో రిక్షా సంఘం సంఘం
13 లారీల సంఘం
14 కార్ల సంఘం
15 భవన కార్మిక సంఘం
16 పూలే యువజన సంఘాలు
17 అంబేడ్కర్ యువజన సంఘాలు
18 సావిత్రిబాయి సంఘాలు
19 బాడీ డోనర్స్ ఆర్గనైజేషన్స్ (శరీర అవయవ దాన సంఘాలు )
20 సమాచార హక్కు అమలు ( RTI Act Activists ) సంఘాలు
21 సాంస్కృతిక సంఘాలు
22 కవులు రచయితల సంఘాలు
23.హ్యూమన్ రైట్స్ సంఘాలు
24 వ్యాపారవేత్తల సంఘాలు
25.ప్రవాస భారతీయ సంఘాలు NRI Associations
26 సోషల్ మీడియా విభాగం
27.వ్యవసాయ దారుల విభాగం
28.వ్యవసాయ కూలీల విభాగం
29.ట్రాన్స్ జెండర్ విభాగం
30 ఫిజికల్లీ చాలెన్జ్ విభాగాలు
31.ఎక్స్ సర్వీస్ మెన్ విభాగం
32.బ్లడ్ డోనర్స్ విభాగం
33.సంచార జీవుల విభాగం

ఇంకా కొన్ని అనుబంధ సంఘాలను కూడా ఏర్పాటు చేయబడును.

**డాక్టర్.కె శివ భాగ్యా రావు బహుజన్**
**నేషనల్ కన్వీనర్**
**పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి**

# నరసరావుపేట టీడీపీ ఇన్ ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబుపై దాడి అమానుషం

## నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం

నరసరావుపేట. ప్రజాపాలన : నరసరావుపేట టీడీపీ ఇన్ ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబుపై పోలీసులు దాడికి పాల్పడటం హేయమైన చర్యగా భావిస్తున్నామని నవతరంపార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. ఈరోజు నరసరావుపేటలోని ప్రైవేట్ హాస్పటల్ లో వైద్య చికిత్స పొందుతున్న నరసరావుపేట టీడీపీ ఇన్ ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబును నరసరావుపేట నవతరం పార్టీ పార్లమెంట్ ఇన్ ఛార్జ్ డాక్టర్ గోదా రమేష్ కుమార్ మరియు నవతరంపార్టీ కార్యకర్తలతో కలసి వెళ్ళి పరామర్శించారు. వైద్యులను అడిగి చదలవాడ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్య చికిత్సను అందించాలని కోరారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో రావు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నరసరావుపేట రూరల్ పరిధిలోని జొన్నలగడ్డ గ్రామంలో వైస్సార్ విగ్రహ ఘటనలో టీడీపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి ఆచూకీ కూడా కుటుంబ సభ్యులకు తెలుపకపోవడంతో డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు నవూచారమందించడంతో విషయంపై శాంతియుత ధర్నాకు దిగిన డాక్టర్ చదలవాడ అరవిందబాబుపై పోలీసులు దాడికి పాల్పడటమే కాకుండా దాడిలో గాయపడ్డ అరవిందబాబును హాస్పటల్ కు తరలించే క్రమంలో పోలీసుల సమక్షంలోనే వైస్సార్ కార్యకర్తలు అంబులెన్స్ పై దాడికి పాల్పడి అద్దాలు పగులగొడితే ఇంతవరకు వారిపై కేసు నమోదుచేయకపోవడం సిగ్గుచేటని ప్రజా స్వామ్యంలో అధికారం శాశ్వతంకాదని అధికారులే శాశ్వతంగా పనిచేస్తూ ప్రజాస్వామ్యానికి భంగంకలగకుండా చూడాలని ప్రజలకు రక్షణగా ఉండవలసిన రక్షకభటులే ఇలా దాడులకు పాల్పడితే సామాన్యులకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. తక్షణమే ఘటనపై హోంమంత్రి మేకతోటి సుచరిత,డీజీపీ,ఎస్పీ స్పందించి ఘటనపై విచారణ జరిపించి నిందితులను అరెస్ట్ చేసి శిక్షించాలని కోరారు. అనంతరం నవతరం పార్టీ నరసరావుపేట పార్లమెంట్ ఇన్ ఛార్జ్ డాక్టర్ గోదా రమేష్ కుమార్ మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో తోట చంద్రయ్యను వైసీపీ నాయకులు,కార్యకర్తలు హత్య జరిపిన ఘటన గురించి ప్రజల దృష్టి మరలించేందుకు నరసరావుపేట రూరల్ పరిధిలో విగ్రహ నాటకం వైసీపీ మొదలు పెట్టిందని అధికారంలో ఉన్న వైస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలే రోడ్లపై ధర్నాలకు దిగుతుంటే వీరు



సామాన్యులకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలిపే అధికారం ప్రజలకుందని అటువంటి నాయకులపై పోలీసులు దాడులకు దిగడం దేనికి సంకేతమో తెలపాలని దాడికి గురికాబడిన అరవిందబాబును అంబులెన్సులో తరలిస్తుంటే వైసీపీ కార్యకర్తలు పోలీసుల సమక్షంలోనే అంబులెన్సుపై దాడిచేసి అద్దాలు పగులగొట్టిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రజలకు అర్థమైందని తక్షణమే ఉన్నతాధికారులు ఘటనపై విచారణ జరిపి నిందితులను శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్,హుస్సేన్,శ్రీను,ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు వృద్ధులు కుఆర్థిక సహాయం




రాజు పాలెం . ప్రజా పాలన : గణపవరం గ్రామం చెందిన మర్రి జై భారత్ రెడ్డి గారు ఆర్థిక సహకారంతో రాజుపాలెం మండలం వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం ఆదివారం ఆశ్రమంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆశ్రమంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గత నాలుగు సంవత్సరాల నుండి ప్రతిసంక్రాంతి పండుగ రోజు ఆశ్రమంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు వృద్ధులకు సంక్రాత్రి పండుగ వాతావరణం కల్పిస్తూ వారికి మంచి విందు ను ఏర్పాటు చేస్తున్నమర్రి జై భారత్ రెడ్డి తన సతీమణి కళ్యాణ్ ని ఆశ్రమం నిర్వాహకులు వారు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మర్రి జై భారత్ రెడ్డి మాట్లాడుతూ ఆశ్రమానికి తన వంతు ఎప్పుడు సహాయ సహకారాలు ఉంటాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో విజయ మర్రి జై ప్రకాష్ రెడ్డి సురేందర్ రెడ్డి బత్తుల వెంకటేశ్వర్లు జ్ఞాన ప్రకాశ రావు ఆశ్రమం చైర్మన్ గరికపాటి విజయలక్ష్మి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# మధిర సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు



మధిర : మదిర సేవా సమితి ఆధ్వర్యంలో ఈరోజు ఆజాద్ రోడ్డు నందు ముగ్గుల పోటీలు (రంగులవల్లిక) 22 వ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ లింగాల కమల్ రాజు గారు, తెలంగాణ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రముఖ వైద్యులు డాక్టర్ రామనాదం గారు, మధిర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ సూరంశెట్టి కిషోర్ గార్లు, ఖమ్మం జిల్లా మాజీ ఆర్య వైశ్య అధ్యక్షులు ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహారావు గారు, పల్లపోతు వెంకటేశ్వరరావు, సయ్యద్ ఇక్బాల్, మేరి ప్యారి గారు కొన ధనికుమార్, పాటిబండ్ల సత్యంబాబు, దారా బాలరాజు, కర్నాటి రామారావు గారు, పాల్గొన్నారుమొదటి బహుమతి శ్రీమతి తలుపుల శ్రీలత గారికి ?5000 రూపాయలు, దాత శ్రీ పబ్బతి వెంకట రవి కుమార్ గారు, ద్వితీయ బహుమతి 3500 మల్లా సత్యవతి, దాత శ్రీ వేమూరి సునీల్ కుమార్ గారు, రిటైర్డ్ ఏ సి టి ఓ వారి సతీమణి వేమూరి నాగరాణి గారి జ్ఞాపకార్థం, తృతీయ బహుమతి 3000 రూపాయలు లు వనమా చంద్రకళ దాత శ్రీ యారగోర్ల శ్రీనివాస రావు అండ్ సురేష్ గారు, నాలుగో బహుమతి 2500 శ్రీ రామోజీ రమాదేవి గారు దాత కొనా దని కుమార్ 15వ వార్డ్ కౌన్సిలర్, పంచమ బహుమతి రెండు వేల రూపాయలు దాసరి జ్యోతి దాత శ్రీ దేవిశెట్టి రంగా రావు గారు ఆర్థిక సహకారం అందించారుఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి సభ్యులు పల్లపోతు ప్రసాద్ రావు గారి అధ్యక్షతన కమిటీ సభ్యులు కోమటిడి శ్రీనివాసరావు, మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు చారుగుండ్ల లక్ష్మీ నరసింహ మూర్తి, యర్రా లక్ష్మణ్, షేక్ జహంగీర్ బసవరాజు వాసుదేవ రావు కోమటి సుధాకర్ పాల్గొన్నారు.



# సంక్రాంతి సంబరాలలో ఎమ్మెల్యే రామిరెడ్డి అమర యాదగిరి

కావలి జనవరి 16 ప్రజాపాలన ప్రతినిధి:కావలి జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండు నందు కావలి డివిజన్ ఆర్యవైశ్య సంఘం, కావలి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబరాలు జరగగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, అమర యాదగిరి గుప్తా తదితరులు గాలి పటాలు ఎగుర వేశారు. పలు సంప్రదాయ క్రీడలను నిర్వహించారు. కోడింబిల్ల, ఢంకా లాట, బొంగరాలాట, గాలిపటాలు, తదితర సంప్రదాయ ఆటలను జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, సర్ వారి సతీమణి ఆదిలక్ష్మి, వారి కుమారుడు సాకేత్ రెడ్డి లు విచ్చేసి ఆటల పోటీల్లో పాల్గొన్నారు. ఆటల పోటీలకు వచ్చిన వారందరికీ అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోహర్ బాబు, కనమర్లపూడి వెంకట నారాయణ, అమర వేదగిరి సుబ్బారాయుడు గుప్త, తిరువీధి ప్రసాద్, పట్టణంలోని ఆర్య వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో అగ్ని ప్రమాదం..

## పరుగులు తీసిన అపార్ట్‌మెంట్ వాసులు



హైదరాబాద్: అగ్ని ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ప్రమాదశాత్తు, షార్ట్ సర్క్యూట్ కారణంగా ఎన్నో ప్రమాదాలు జరిగి ఆస్తి మొత్తం బుగ్గిపాలవుతోంది. ఇక తాజాగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ హైదరగూడలో ఓ అపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. 5వ అంతస్తులోని 521 ఫ్లాట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అపార్ట్‌మెంట్‌లో ఉన్న వాసులంతా భయభ్రాంతులకు గురయ్యారు. భయంతో పరుగులు తీశారు. అయితే అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో ఫ్లాట్‌లో ఎవ్వరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయ్యింది. ప్రమాద విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

PAY BACK TO SOCIETY SNEHA CLUB
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

## సంపాదకీయం

సోమవారం 17, జనవరి 2022

## వృద్ధి విచిత్రాలలో జీవన వాస్తవాలు

ప్రజలను సతమతం చేస్తున్న అసలు సమస్యలను పరిష్కరించడంపై పాలకులు శ్రద్ధ చూపడం లేదు. వారి దృష్టి అంతా ఎన్నికల పోరాటాల పైనే ఉంది. శంకుస్థాపనలు జోరుగా చేస్తున్నారు. వైద్య వసతులు లేని ఆస్పత్రులు, నిర్మాణం పూర్తికాని వంతెనలను ప్రారంభిస్తున్నారు. రోజు కొక నినాదాన్ని ప్రజల్లోకి వదులుతున్నారు. పరిస్థితులు అన్నీ వింతగా ఉన్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని గొప్పలు చెప్పుకోవడం మరీ వింతగా ఉంది. ఉజ్వల తారగా ప్రకాశించగలదని ఆశిస్తే ఉల్కలా రాలిపోయింది! 2021-22 ఆర్థిక సంవత్సరంలో జాతీయ ఆదాయానికి సంబంధించి ఈ నెల 7వ తేదీన ఎన్ఎస్ఓ (నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్) విడుదల చేసిన 'మొదటి ముందస్తు అంచనాల' (ఫస్ట్ అడ్వాన్స్ ఎస్టిమేట్స్ ఎఫ్ఏఇ) నివేదిక గురించి నేను ప్రస్తావిస్తున్నాను. ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, గోవా మణిపూర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ఆ అంచనాలకు విశేష ప్రచారం కల్పించారు. ఆ ప్రచార మహత్యం ఎంతో సేపు (రోజులు కూడా కాదు) నిలవలేదు. వాస్తవాలను కప్పిపుచ్చడం సాధ్యమా? సరే, అసలు విషయానికి వద్దాం. ఆ అంచనాలలో ఒక ముఖ్య అంకె 9.2 శాతం. ఏమిటీ గణాంకం? స్థిరమైన ధరల ప్రాతిపదికన 2021- 22లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో పెరుగుదల 9.2 శాతంగా ఉండగలదని ఎన్ఎస్ఓ అంచనా వేసింది. 2020-21లో జీడీపీ - 7.3 శాతం మేరకు సంకోచించిందన్న వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుంటే 9.2 శాతం పెరుగుదల అసాధారణ వృద్ధి రేటులా కన్పించదూ? 2020-21లో ఆర్థికాభివృద్ధి క్షీణతను పూర్తిగా పూరించుకోవడంతో పాటు 2019-20 ఆర్థిక సంవత్సరంలో పెరుగుదలపై ఇంచుమించు 1.9 శాతం అధిక వృద్ధిని సాధించగలమని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు మహెూత్సాహంతో వెల్లడించారు. 'అది సత్యమే అయిన ఆనందకరము' అన్న కవి వాక్కు గుర్తు చేసుకుంటూ ప్రభుత్వ అంచనా నిజమయితే నేను చాలా సంతోషిస్తానని ముందుగానే చెబుతున్నాను (మరి ప్రపంచబ్యాంకు అంచనా 8.3 శాతంగా మాత్రమే ఉందని ఈ సందర్భంగా మీకు గుర్తు చేయడం నా బాధ్యత). ఎన్ఎస్ఓ అంచనాపై ప్రభుత్వం ఎందుకు అంతగా ఆనందపడిపోయిందో నాకు అర్థం కావడం లేదు. 2019-20లో స్థిరమైన ధరల ప్రాతిపదికన జీడీపీ రూ. 1,45,69,268 కోట్లు. 2020-21లో మహమ్మారి కారణంగా జీడీపీ రూ. 1,35,12,740 కోట్లకు తగ్గిపోయింది. 2019-20లోని జీడీపీ పరిమాణాన్ని అధిగమించినప్పుడు మాత్రమే 2020-21లో జీడీపీ నష్టాన్ని భర్తీ చేసుకోగలిగి, అంతకు ముందటి ఆర్థిక సంవత్సర స్థూలదేశీయోత్పత్తి స్థాయికి చేరగలుగుతాము. ఎన్ఎస్ఓ అంచనాల ప్రకారం ఆ పురోగతి 2021-22లోనే సాధ్యమవుతుంది. అయితే చాలా మంది ఆర్థికవేత్తలు ఆ అంచనాను సందేహిస్తున్నారు. కొవిడ్-19, దాని కొత్త వేరియంట్ మళ్ళీ విజృంభిస్తుండడంతో ఆ సంశయం మరింత తీవ్రమయింది. ఎన్ఎస్ఓ ముందస్తు అంచనాలను మరింత నిశితంగా పరిశీలిద్దాం. 2021-22లో జీడీపీ వృద్ధి, 2019-20 జీడీపీ కంటే రూ. 1,84,267 కోట్ల మేరకు పెరుగుతుందనేది అంచనా. వృద్ధిరేటు పెరుగుదల కేవలం 1.26 శాతం. నిజానికి ఇది చాలా స్వల్ప మొత్తం పెరుగుదల. ఇది చెప్పుకోదగిన పెరుగుదల ఎంత మాత్రం కాదు. ఆర్థిక వ్యవస్థ ఎక్కడైనా వక్రగతి పడితే ప్రతిపాదిత వృద్ధి తుడిచిపెట్టుకుపోతుంది. ఉదాహరణకు ప్రైవేట్ వినియోగం స్వల్పంగా తగ్గినా, ఎగుమతులకు ఆటంకాలు ఏర్పడినా, పెట్టుబడులు లక్ష్యం మేరకు రాకపోయినా ప్రతిపాదిత 'అదనపు' వృద్ధి అసాధ్యమైపోతుంది. 2021-22లో జీడీపీ, 2019-20 నాటి జీడీపీతో సమానంగా ఉంటే అదే చాలా గొప్ప పురోగతి అవుతుంది. ఇది వాస్తవిక అంచనా. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారతే అగ్రగామి అని ప్రభుత్వం ఘనంగా చెబుతోంది. అయితే నిజమేమిటి? మన జీడీపీ వృద్ధి గత ఆర్థిక సంవత్సరంలో సంకోచించగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆశాజనకంగా ఉంది. చైనా ఆర్థిక వ్యవస్థ గత రెండు ఆర్థిక సంవత్సరాలలో ం2.3, ం8.5 వృద్ధిరేట్లను నమోదు చేసింది. మన అధికార వర్గాలు ఈ వాస్తవాన్ని ఎలా విస్మరిస్తున్నాయి? సగటు భారతీయుడు 2019-20 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2020-21లో పేదరికంలోకి జారిపోయాడని, 2021-22లో సైతం పేదరికంలోనే కొనసాగుతాడని ఎన్ఎస్ఓ గణాంకాలు స్పష్టం చేశాయి. 2019-20లో కంటే ఆ తరువాత రెండు ఆర్థిక సంవత్సరాలలో అతడి వినియోగ వ్యయాలు తక్కువగా ఉన్నట్టు ఎన్ఎస్ఓ పేర్కొంది. వినియోగేతర సూచికలు కూడా కలవరం కలిగించేవిగానే ఉన్నాయి. ప్రభుత్వ వ్యయాలను గణనీయంగా పెంపొందించాలని ఆర్థికవేత్తలు ఎంతగా మొత్తుకున్నా 2020-21లో 'ప్రభుత్వ అంతిమ మూలధన వ్యయం' (జిఎఫ్ సిఇ) అంతకు ముందటి ఆర్థిక సంవత్సరంలో కంటే కేవలం రూ. 45,003 కోట్లు మాత్రమే అధికంగా ఉంది. అదేవిధంగా 2021- 22లో ఈ వ్యయం గత ఆర్థిక సంవత్సరంలో కంటే కేవలం రూ. 1,20,562 కోట్లు మాత్రమే అధికంగా ఉంది. పెట్టుబడులు కుంటినడక నడుస్తున్నాయి. మహమ్మారితో కుదేలయిపోయిన దేశ ఆర్థికవ్యవస్థను పూర్తి స్థాయిలో శీఘ్రగతిన పునరుద్ధరించేందుకు దోహదం చేసే విధంగా పెట్టుబడుల పురోగతి లేదనేది ఒక కఠోర వాస్తవం. జీడీపీ పెరుగుదల గురించి పాలకులు ఘనంగా చెబుతున్నారు. అయితే ప్రజల పిచ్చాపాటీ దేని గురించి? జీడీపీ పెరుగుదల అంచనాల గురించా? కానే కాదు. వంటగ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరల గురించే కాదూ? నిరుద్యోగం విషయం మరి చెప్పాలా? సిఎమ్ఐఇ అధ్యయనం ప్రకారం పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు 8.51 శాతం కాగా గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు 6.74 శాతం. వాస్తవ పరిస్థితులు మరింత విషమంగా ఉన్నాయి. చాలా మంది చేస్తున్న 'ఉద్యోగాలు' వారి నిరుద్యోగితను మరుగుపరిచేవి మాత్రమే. పప్పు ధాన్యాలు, పాలు మొదలైన నిత్యావసరాల ధరలు సామాన్య ప్రజలను కలవరపరుస్తున్నాయి పిల్లల చదువుల విషయమై ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు అసంఖ్యాకంగా ఉన్నారు. గ్రామీణ బాలలకు, నగరాలలో పేద కుటుంబాల పిల్లలకు గత రెండు సంవత్సరాలుగా పాఠ్యాంశాల బోధన సమకూరడం లేదు. ఇక అభద్రతా భావం అంతకంతకూ పెరిగిపోతోంది. విభిన్న మతాల జనాభా కలగలుపుగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలు, మధ్య భారతంలోనూ పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. ఎక్కడైనా సరే పరిస్థితి ఏ మాత్రం అదుపు తప్పినా సర్వత్రా శాంతిభద్రతలు భగ్నమయిపోయే ప్రమాదముంది. విద్వేష ప్రసంగాలు పెరిగిపోతున్నాయి. సామాజిక మాధ్యమాలు దుర్వినియోగమవుతున్నాయి. మహిళలు, బాలలకు వ్యతిరేకంగా నేరాలు పెచ్చరిల్లుతున్నాయి. కొవిడ్, కొత్త వేరియంట్లపై ఆందోళన గురించి మరి ప్రత్యేకంగా ప్రస్తావించాలా? ప్రజలను సతమతం చేస్తున్న అసలు సమస్యలను పరిష్కరించడంపై పాలకులు శ్రద్ధ చూపడం లేదు. వారి దృష్టి అంతా ఎన్నికల పోరాటాలపైనే ఉంది. శంకుస్థాపనలు జోరుగా చేస్తున్నారు. వైద్యవసతులు లేని ఆస్పత్రులు, నిర్మాణం పూర్తికాని వంతెనలను ప్రారంభిస్తున్నారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో '80 శాతం' మంది '20 శాతం' మందితో పోరాడనున్నారని ప్రకటిస్తున్నారు. రోజుకొక నినాదాన్ని ప్రజల్లోకి వదులుతున్నారు. పరిస్థితులు అన్నీ వింతగా ఉన్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థ అని గొప్పలు చెప్పుకోవడం మరీ వింతగా ఉంది.

# బిజెపిపై కదనంలో కదలికలు



ఎ.పి, తెలంగాణలకు బిజెపి కేంద్రం చేసింది లేకపోగా వివక్షకు గురి చేసిందనే అభిప్రాయం, అసంతృప్తి ప్రజలలో బలంగా వున్నాయి. కనుకనే ఇక్కడ పాలక పార్టీలు కూడా బిజెపి కి వ్యతిరేకంగా గట్టిగా పోరాడేట్టు చూడాలన్నది సిపిఎం నిశ్చితాభిప్రాయం. జాతీయ స్థాయిలో ఎప్పటికి ఏం జరుగుతుందనేది వేచి చూడవలసిన అంశం. ఎందుకంటే బిజెపికి వ్యతిరేక కూటమికి తానే నాయకురాలినన్నటు, కాంగ్రెస్ స్థానం తనదే అయినట్టు పశ్చిమ బెంగాల్ తృణమూల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హడావుడి చేస్తున్నా ఆమె విశ్వసనీయతకు, విస్తరణకు పరిమితులున్నాయి. పంజాబ్, గోవాలలో ఆప్ కూడా అదే ధోరణిలో వుంది. ఫిబ్రవరి మార్చి ఎన్నికల ఫలితాల తర్వాత వీరిలో ఎవరి అంచనాలు, ఆశలు ఏమేరకు నిజమయ్యేది తేలిపోతుంది. దాంతోపాటే భవిష్యత్ పరిణామాల సంకేతాలూ వస్తాయి. ఈ మొత్తం ప్రక్రియలో బిజెపిని ఎవరు ఏ మేరకు వ్యతిరేకించినా లౌకిక ప్రజాస్వామ్యానికి, ఫెడరలిజానికి మేలు కలుగుతుంది. అలాంటి అన్ని ప్రయత్నాలను బలపర్చడంతో పాటు ఆ పోరాటాన్ని మరింత బలోపేతం చేయడం కీలక కర్తవ్యమవుతుంది. సిపిఎం కేంద్ర కమిటీ సమావేశాలు ఇటీవల హైదరాబాదులో ముగిశాయి. బిజెపిని ఓడించేందుకుగాను ఆయా రాష్ట్రాల రాజకీయ పొందికను బట్టి సరైన వ్యూహాన్ని నిర్ణయించుకోనున్నట్టు ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సమావేశాల అనంతరం చెప్పారు. చాలా రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు బలంగా వున్న నేపథ్యం గమనంలో వుంచుకొని అడుగులు వేస్తామన్నారు. ఈ సమావేశాలకు ముందు నుంచి షరా మామూలుగా కాంగ్రెస్‌తో పొత్తుకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటారా లేదా అని ఊహాగానాలు చేసిన మీడియా ఆయనను అదే విధమైన ప్రశ్నలు వేసింది. రాష్ట్రాలలో పరిస్థితి అన్నప్పుడు కాంగ్రెస్ ప్రధాన పాత్రలో వున్న చోట్ల లేదా తమిళనాడులో డిఎంకె కూటమిలో అది వున్నచోట తగు విధంగా చర్చించి నిర్ణయిస్తామని ఏచూరి స్పష్టం చేశారు. నిరంకుశ మతతత్వ విధానాలు, విశృంఖల కార్పొరేటీకరణ, ప్రజా వ్యతిరేక పోకడలు, రాష్ట్రాలపై దాడులకు ప్రతిరూపంగా మారిన బిజెపిని ఓడిస్తేనే దేశానికి రక్ష అని సిపిఎం భావిస్తున్నట్టు స్పష్టం చేశారు. యు.పి లో సమాజ్‌వాది పార్టీ బిజెపి ని ఓడించే ప్రధాన శక్తిగా వుందని, దాన్ని తాము బలపర్చడం ఒకటైతే పొత్తులు, సర్దుబాట్లు ఏ మేరకు సాధ్యమో చూడాల్సి వుందని సిపిఎం నేత వివరించారు. రైతాంగ ఉద్యమానికి అగ్రస్థానంలో నిలిచిన పంజాబ్‌లో ఇప్పటికే సిపిఐ, సిపిఎం చర్చలు జరిపాయని ఇతర పక్షాల విషయం పరిశీలిస్తామని తెలిపారు.

సిపిఎం విధానం, బిజెపి దుష్ప్రచారం

ఏప్రిల్‌లో కేరళలో జరిగే సిపిఎం 23వ అఖిల భారత మహాసభలకు రాజకీయ ముసాయిదా విడుదల చేసినప్పుడు మరింత నిర్దిష్టంగా ఈ విషయం చర్చకు వస్తుంది. మహాసభ ఇచ్చే తుదిరూపం రానున్న మూడేళ్లకు మార్గదర్శకమవుతుందనేది తెలిసిందే. కేంద్ర కమిటీ సమావేశాలు జరుగుతున్నప్పుడే యు.పి, పంజాబ్‌లతో సహా అయిదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల తేదీలు ప్రకటించడంతో ఈ సమావేశం నిర్ణయాలు మరింత ప్రాధాన్యత పొందాయి. బిజెపిని ఓడించేందుకు తృతీయ కూటమి ఏర్పాటు మాట వచ్చినప్పుడు ఎన్నికల ఫలితాల తర్వాతనే ఏ సంఘటనైనా సాధ్యమని ఏచూరి సోదాహరణంగా చెప్పారు. 1977లో జనతా పార్టీ కూడా ఎన్నికల తర్వాతనే ఏర్పడిందనీ, 1989, 1996, 1998, 2004 ఎన్నికల తర్వాతనే కూటముల నామకరణం రూపకల్పన జరిగాయని గుర్తు చేశారు. దీన్నిబట్టి సిపిఎం ప్రత్యామ్నాయం ఏర్పడుతుందనే విశ్వాసం కోల్పోయిందని బిజెపి నేతలు కొందరు వ్యాఖ్యలకు పాల్పడటం హాస్యాస్పదం. బిజెపిని నికరంగా ఖచ్చితంగా వ్యతిరేకించే సిపిఎం, వామపక్షాల విధానం తెలిసినా అదేదో కాంగ్రెస్ అనుకూలతగా చిత్రించే వారి ప్రచారాలకు అవకాశం లేకుండా పోయింది. దాంతో అసలు కమ్యూనిస్టులకు ఉనికి లేకుండా పోయిందని ఉక్రోషపూరితమైన వ్యాఖ్యలకు దిగారు. మొన్నటి రైతాంగ ఉద్యమంతో కేంద్రం మెడలు వంచడంలో ముందు నిలిచింది...రేపు ఫిబ్రవరిలో దేశ వ్యాపిత సమ్మెతో మరో సమరభేరి మోగించనున్నదీ కమ్యూనిస్టులనే వాస్తవం వారు దాచేస్తే దాగదు. నోరు తెరిస్తే కమ్యూనిస్టులు తమ సైద్ధాంతిక శత్రువులని ప్రకటించే బిజెపి సిపిఎం రాజకీయ విధానం సహించలేకపోవడంలో ఆశ్చర్యం ఏమీలేదు.

కెసిఆర్‌తో భేటీ, చర్చలు

ఈ సమావేశం సందర్భంగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, సీతారాం ఏచూరి తదితరులు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి చర్చలు జరపడంపై బిజెపి మరిన్ని ప్రచారాలకు దిగుతున్నది. పినరయి గతం లోనూ కెసిఆర్‌ను కలుసుకున్న సందర్భాలున్నాయి. రాష్ట్రాల మధ్య సంబంధాలు, ఫెడరల్ వ్యవస్థపై బిజెపి దాడులను ఎదుర్కోవలసిన అవసరం రీత్యా ఇలాంటి పరస్పర భేటీలు చాలా అవసరం, ఉపయోగం కూడా. బిజెపి ముఖ్యమంత్రులు వరుసకట్టి దిగిపోయి కెసిఆర్‌ను అరెస్టు చేసి ఈడ్చుకుపోతామని నోరు పారేసుకుంటున్న సమయంలో పినరయి విజయన్-కెసిఆర్ భేటీ ప్రత్యేకత సంతరించుకుంది. వాస్తవానికి ఎపి ముఖ్యమంత్రి జగన్ కూడా తనపై వున్న సిబిఐ కేసుల కారణంగానే కేంద్రం ముందు మౌనంగా వుంటున్నారనే అభిప్రాయం బలంగా వుంది. బిజెపి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఆయుధాలుగా వినియోగించడం అందరూ చూస్తున్నదే (కేరళ ప్రభుత్వం ఈ అంశంపై కోర్టులో సవాలు చేసింది కూడా). విజయన్ కేంద్ర కమిటీ సమావేశాలకు వస్తున్నారని తెలుసుకున్న కెసిఆర్ సిపిఎం జాతీయ నాయకత్వాన్ని కూడా ఆహ్వానించారు. దేశ రాజకీయ పరిస్థితులు బిజెపిని ఓడించవలసిన అవసరం వుందని ఉభయులూ అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో హైదరాబాదు పర్యటనలో వున్న సిపిఐ కార్యదర్శి రాజా కూడా సిపిఐ తెలంగాణ నాయకులతో కెసిఆర్‌ను కలిశారు. సిపిఎంకు సంబంధించి తెలుగు రాష్ట్రాల నేతలు కలిసినవారిలో లేరు. తాము మౌలికంగా బిజెపిని ఓడించేందుకు కృషి జరగాలనే విషయం మాట్లాడామని, తెలంగాణలో నిర్దిష్టంగా ఏం చేయాలో రాష్ట్ర నాయకత్వం నిర్ణయించుకుంటుందని మీడియాకు జాతీయ నేతలు చెప్పారు. దేశంలోనైనా రాష్ట్రాలలోనైనా ఎన్నికలు వచ్చినపుడు పొత్తులు ఎత్తుగడలు నిర్ణయమవుతాయి తప్ప ముందస్తుగా వాటి గురించి నిర్ణయాలు వుండబోవని వివరించారు. ఏదో కెసిఆర్ దావత్ కోసమే కలిసినట్టు ఆరోపణలు చేసేవారికి ఈ సమాధానం రుచించకపోయినా చేయగలిగింది వుండదు.

కాంగ్రెస్ పరిస్థితి

పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వంటి వారు బిజెపి, టిఆర్ఎస్ ఒకటేనని తమను రాకుండా చేయడానికే ఈ వ్యతిరేక ప్రహసనం నడిపిస్తున్నారని చేసే ఆరోపణలు ఆ పార్టీ కోణాన్ని చెబుతాయి. కెసిఆర్ అంతకు ముందు తమిళనాడు వెళ్లి ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కలిసి వచ్చారు. వామపక్ష నాయకులతో చర్చల తర్వాత రెండు రోజులకు బీహార్ ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ వచ్చారు. దీని తుది రూపం తెలియకపోయినా గతంలో ఫెడరల్ ఫ్రంట్ అన్నప్పటికి భిన్నంగా ఈసారి కెసిఆర్ వ్యవరిస్తున్నారనేది పరిశీలకుల భావన. పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ బలహీనంగా వుందనేది ఆ నాయకులు జీర్ణించుకోవాలి. బిజెపిని నిలవరించగల శక్తులుగా పలు రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు వున్నాయన్నది కూడా వాస్తవం. ఆ పార్టీలతో కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరు కూడా ఒకే మాదిరిగా లేదు. చాలా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలకు కాంగ్రెస్ ప్రత్యర్థిగా వుంటుంది. కేరళలోనే సిపిఎంకు కాంగ్రెస్ నాయకత్వంలోని యుడిఎఫ్ ప్రధాన ప్రత్యర్థిగా వుంటున్నది. దాని అంతర్గత పరిస్థితి ఇప్పటికీ అస్తవ్యస్తంగా అయోమయంగానే వున్నది. బిజెపిని వ్యతిరేకించడం కంటే స్థానికంగా తన ప్రయోజనాలే ప్రధానంగా చూసుకుంటూ అంతర్గత వివాదాల్లో మునిగి తేలుతున్నది. బిజెపి ని దేశవ్యాప్తంగా ఓడించాల్సిన కర్తవ్యం ముందుకొచ్చిన నేపథ్యంలో ఆ రాష్ట్రాల లోని ప్రధాన పార్టీలు కాంగ్రెస్‌తో కలిసి వ్యవహరించాల్సిందేనన్న వాదన చెల్లదు. అదే సమయంలో వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రధాన శక్తిగా వుందన్నది వాస్తవం. ఇప్పుడు ఎన్నికలు జరిగే అయిదు రాష్ట్రాల లోనూ పంజాబ్ సహా మూడు నాలుగు చోట్ల కాంగ్రెస్ బిజెపిని వ్యతిరేకించే ఒక శక్తిగా వుంది. కనుకనే రాష్ట్రాలలో పరిస్థితిని బట్టి నిర్ణయాలు తీసుకోవాలని సిపిఎం చెబుతున్నది. ఈ క్రమంలో జాతీయ స్థాయిలోనూ రాష్ట్రాలలోనూ కూడా ముఖ్యమంత్రులను కీలక నేతలను కలుసుకోవడంలో వింతేమీ లేకపోగా రాజకీయ చొరవలో భాగంగా చూడవలసి వుంటుంది.

తెలుగు రాష్ట్రాలపై కేంద్రం వివక్ష

ప్రస్తుతం ఎన్నికలు జరగనున్న ఉత్తరప్రదేశ్‌లో బిజెపి పరిస్థితి ఎంత దారుణంగా వుందో ముగ్గురు మంత్రులు, పదిహేను మంది ఎంఎల్ఎల నిష్క్రమణతోనే తెలుస్తుంది. వారు చాలా వరకూ సమాజ్‌వాది పార్టీతో చేరుతున్నారు. యు.పి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విజయంపైనే ప్రధాని మోడీ పునరాగమనం ఆధారపడి వుందని హెూంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యను గుర్తు చేసుకుంటే దీని ప్రభావం అర్థమవుతుంది. పంజాబ్‌లో కాంగ్రెస్, ఆప్‌ల అవకాశాల గురించి తప్ప బిజెపి చర్చలో లేదు. కాంగ్రెస్ నుంచి రాజీనామా చేసిన తాజా మాజీ ముఖ్యమంత్రి అమరీందర్‌సింగ్‌తో పొత్తు పైనే అది దింపుడు కల్లం ఆశలు పెట్టకుంది. మిగిలిన మూడు రాష్ట్రాలలో కూడా పోటీ గట్టిగానే వుంటుంది. ఈ పూర్వ రంగంలో ఉత్తరాదిన తగిలే దెబ్బను కాస్తయినా భర్తీ చేసుకోవడానికి దక్షిణాదిన హడావుడి పెంచుతున్నట్టు అర్థమవుతుంది. అయితే దక్షిణ భారతంలో కేరళ, తమిళనాడు, ఎ.పి, తెలంగాణలలో ఎక్కడా బిజెపికి బలం లేదు. కర్ణాటకలో కూడా కాంగ్రెస్, జెడిఎస్‌ల నుంచి పోటీ వుంటుంది. ఎ.పి, తెలంగాణల లోని వైసీపీ, టిఆర్ఎస్ పార్టీలు పార్లమెంటులో చాలాసార్లు మోడీ విధానాలకు మద్దతునిచ్చినా ఇటీవల కెసిఆర్ కొంత విమర్శ పెంచారు. ఎ.పి సి.ఎం జగన్ వైపున అలాంటి సూచనలేమీ లేవు. ఇటీవలే ముగిసిన సిపిఎం ఏ.పి మహాసభలు రాష్ట్రం పట్ల మోడీ ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా వైసీపీ ప్రభుత్వం పోరాడవలసిన అవసరాన్ని నొక్కి చెప్పాయి. ఆ తర్వాత కాలంలో బిజెపి నేతలు మత తత్వ రాజకీయాలు మరింత పెంచారు. నూతన కార్యదర్శి వి. శ్రీనివాసరావు అనంతపురంలో దీనిపై కార్యక్రమంలో పాల్గొన్నారు కూడా. గుంటూరులో జిన్నా టవర్ వివాదం, తెలంగాణలో హైదరాబాద్‌ను భాగ్యనగర్‌గా మార్చాలనే పిలుపు ఇందులో భాగాలే. ఎ.పి క్రైస్తవ రాష్ట్రంగా తెలంగాణ ముస్లిం రాష్ట్రంగా మారిపోయాయని ఆ పార్టీ నేతలు అంటుంటారు. అయినా జనసేన వారితో పొత్తు కట్టగా టిడిపి కూడా అందుకు పాకులాడుతున్నట్టు వ్యవహరిస్తున్నది. టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగిస్తామని, బిజెపి విషయంలో కెసిఆర్ మరింత దృఢంగా పోరాడాలని తాము భావిస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వ్యాఖ్యానించారు.

ఎ.పి, తెలంగాణ లకు బిజెపి కేంద్రం చేసింది లేకపోగా వివక్షకు గురి చేసిందనే అభిప్రాయం, అసంతృప్తి ప్రజలలో బలంగా వున్నాయి. కనుకనే ఇక్కడ పాలక పార్టీలు కూడా బిజెపి కి వ్యతిరేకంగా గట్టిగా పోరాడేట్టు చూడాలన్నది సిపిఎం నిశ్చితాభిప్రాయం. జాతీయ స్థాయిలో ఎప్పటికి ఏం జరుగుతుందనేది వేచి చూడవలసిన అంశం. ఎందుకంటే బిజెపికి వ్యతిరేక కూటమికి తానే నాయకురాలినన్నటు, కాంగ్రెస్ స్థానం తనదే అయినట్టు పశ్చిమ బెంగాల్ తృణమూల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హడావుడి చేస్తున్నా ఆమె విశ్వసనీయతకు, విస్తరణకు పరిమితులున్నాయి. పంజాబ్, గోవాలలో ఆప్ కూడా అదే ధోరణిలో వుంది. ఫిబ్రవరి మార్చి ఎన్నికల ఫలితాల తర్వాత వీరిలో ఎవరి అంచనాలు, ఆశలు ఏమేరకు నిజమయ్యేది తేలిపోతుంది. దాంతోపాటే భవిష్యత్ పరిణామాల సంకేతాలూ వస్తాయి. ఈ మొత్తం ప్రక్రియ లో బిజెపిని ఎవరు ఏ మేరకు వ్యతిరేకిం చినా లౌకిక ప్రజాస్వామ్యానికి, ఫెడరలి జానికి మేలు కలుగుతుంది. అలాంటి అన్ని ప్రయత్నాలను బలపర్చడంతో పాటు ఆ పోరాటాన్ని మరింత బలోపేతం చేయడం కీలక కర్తవ్యమవుతుంది. యావత్తు దేశం ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని సిపిఎం తగిన ఎత్తుగడలతో బిజెపి పట్ల ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత చెదిరిపోకుండా వుండే విధంగా వ్యవహరిస్తున్నది. దీనిపై ఎలాంటి కుటిల వ్యాఖ్యానాలకూ కృత్రిమ నిర్ధారణలకు చోటుండదు.

## అయ్యప్ప స్వామి మహా పడి పూజ



ఇబ్రహీంపట్నం జనవరి 16 ప్రజాపాలన ప్రతినిధి :భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండలందండుమైలారం గ్రామంలో అయ్యప్ప స్వామి ఇరుముడి పూజ కార్యక్రమం అయ్యప్ప స్వామిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇరుముడి పూజ ఘనంగా నిర్వహించారు.దండుమైలారం ఇరుమూడి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం ఇంచార్జ్ కొత్త అశోక్ గౌడ్ ,విశ్వహిందూ పరిషత్ అధికార ప్రతినిధి రవినూతల శశిధర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ,ప్రవీణ్ దయానంద్,ఎలక రాజు అశోక్ పవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు



కొడిమ్యాల, జనవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండల కేంద్రంలో జిడిగే శ్రీనివాస్ బాబా ఆధ్వర్యంలో పిల్లలకు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ముగ్గుల పోటీలు ఆదివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల సంక్రాంతి కి సంబంధించిన ముగ్గులు వేసి రంగులు వేసి అందరిని ఆశ్చర్యపరిచారు . అనంతరము ముగ్గులు వేసిన వారందరికీ జిడిగే శ్రీనివాస్ బాబా బహుమతులను అందించారు. అనంతరం జిడిగే శ్రీనివాస్ బాబా మాట్లాడుతూ సంక్రాంతి మన సంస్కృతిలో అతి గొప్ప పండుగని ఉత్తరాయణ కాలంలో తొలి పండు గే సంక్రాంతి అన్నారు. అనంతరం 50 గాలిపటాలను పిల్లలకు ఉచితంగా పంపిణీ చేశారు.జిడిగే శ్రీనివాస్ సేవలను అందరూ కొనియాడారు.

## గోసంగి కుల సంఘ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



రాయికల్, జనవరి16 (ప్రజాపాలన ప్రతినిధి)బీరాయికల్ పట్టణ కేంద్రంలో గోసంగి కుల సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు .ఈ ముగ్గుల పోటీలో సుమారు 40మంది మహిళలు పాల్గొన్నారు ,ఈ పోటీలో 3 ముగ్గురు మహిళలు విజేతలు గా నిలిచారు వారిలో ప్రథమ విజేతగా యస్. గోదావరి,రెండవ విజేతగా కె.కవిత,మూడవ విజేతగా కె.సునీత గెలుపొందగ ,మిగితా మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు మల్యాల శ్రీనివాస్, కార్యదర్శి కె. సత్తయ్య కోశాదికారి కలమడుగు భూమేష్ ,కె.తిరుపతి ,నాగేంద్ర, సుదర్శన్,ప్రసాద్,వినోద్,గంగారాజం , నవదీప్ తది తరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



కోరుట్ల, జనవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి) :కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో అచ్చ రవి అనే వ్యక్తీ అనారోగ్యం కారణంగా ఇటివల మరణించాడు. మృతుడికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు.మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయ నిమిత్తం అదే గ్రామం లో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి 2006-2007 పూర్తి చేసుకున్న స్నేహితులు 10,000/- రూపాయలను ఆర్థిక సహాయం మృతుడి కుటుంబానికి అందించారు.

## ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహన్ జీ మాయావతి జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం జనవరి తేది 16 ప్రజా పాలన ప్రతినిధి :తుర్కయాంజల్ మున్సిపాలిటీ అధ్యక్షులు వద్దిగళ్ల బాబు అధ్యక్షత న తుర్కయాంజల్ చౌరస్తాలో బహుజన్ సమాజ్ కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం ఇబ్రహీంపట్నం అంబెడ్కర్ చౌరస్తా లో 317 %+ూ% ని సవరించాలని గత కొన్ని రోజులుగా దీక్ష చేస్తున్న ప్రభుత్వ టీచర్ గోపగళ్ల ప్రతాప్ దీక్షకు బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయాంజల్ మున్సిపాలిటీ కమిటీ తరపున అభినందించి దీక్షకు పూర్తి మద్దతు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు యడవల్లి శ్యామ్, సెక్రటరీ భూతం రమణ, కోశాధికారి పట్నం రమేష్ కురుమ, కార్యదర్శి లపంగి రాజు, కోహెడ సెక్టార్ అధ్యక్షులు శీలం అంగద్ కుమార్, సైదులు, పంది సతీష్ కుమార్, మరియు బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ప్రజా సమస్యలపై పోరాడే ఉద్యమ నాయకుడు హెచ్చు కోటయ్య:సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు



బోనకల్, జనవరి 16 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవింద పురం ఎల్ గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు హెచ్చు కోటయ్య మృతి శనివారం గుండెపోటుతో మృతి చెందారు.వారికి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సిపిఎం పార్టీలో అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై పోరాడే ఉద్యమ శిఖరాన్ని కోల్పోయామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. కోటయ్య మృతదేహంపై ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. మృతదేహాన్ని ఆర్ సి యం చర్చిలో అర్ధ గంట పాటు ఉంచి ఫాదర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. ఫాదర్ మాట్లాడుతూ హెచ్చు కోటయ్య గోవిందపురం ఆర్సీఎం చర్చి సంఘ పెద్దలు గా ఎంతో సహాయ సహకారాలు అందించారని చర్చి కి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. గ్రామ కమిటీ మాట్లాడుతూ ఆయన సిపిఎం పార్టీ కి ఎంతో సహాయ సహకారాలు అందించారని, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడిగా పనిచేశారని కూలి పోరాటాలలో ముందుండి నడిపించిన వ్యక్తి హెచ్చు కోటయ్య ఆయన సేవలు మరువలేని అని అన్నారు. పొన్నం వెంకటేశ్వరరావు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శ ఉమ్మనేని రవి,మాజీ సర్పంచ్ మాదినేని నారాయణ, సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రరావు, ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య ,మాజీ ఎంపీపీ, జడ్పిటిసి కొమ్ము శ్రీనివాసరావు, మాజీ సొసైటీ చైర్మన్ ఉమ్మనేని కోటయ్య, మాజీ సర్పంచ్ కొమ్ము కమలమ్మ ,కళ్యాణపు శ్రీనివాసరావు ,ఏడునూతల లక్ష్మన్ రావు, వార్డ్ నెంబర్ పొన్ను రాంబాబు, టీచర్ లక్ష్మణ్, మాది నేని రామచంద్రరావు, కోట కాటయ్య, నల్లమోతు నాగేశ్వరరావు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, కెవిపిఎస్ మాజీ నాయకులుఏసు పోగుబాబు, టిఆర్ఎస్ నాయకులు కళ్యాణపు నాగేశ్వరరావు,సర్పంచ్ ఉమ్మనేని బాబు టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షు కంచర్ల వెంకటి,బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### మాజీ ఎంపీ,బీజేపీ నేత రమేష్ రాథోడ్



జన్నారం రూరల్, జనవరి 16 , ప్రజాపాలన: అకాల వర్షం తో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎంపీ,బీజేపీ నేత రమేష్ రాథోడ్ ఆదివారం మండలంలోని రేండ్లగూడా గ్రామంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు మిర్చి ,పత్తి పంటలకు పూర్తిగా దెబ్బతిందని, రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని అయన డిమాండ్ చేశారు. వెంటనే రైతులను ప్రభుత్వం ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలన్నారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మండలంలోని ఇటివల మరణించిన ఇంధన్ పల్లి గొండ్ గూడ గ్రామానికి, చింతగుడ గ్రామానికి చెందిన టుందిత కుట్నుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గోలి చందు,జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య,మండల ప్రధాన కార్యదర్శి సురేష్,ఎంపీటీసీ మధుసూదన్ రావు,మాజీ సర్పంచ్ భద్రినాయక్,నాయకులు సురేష్, సూర్యం,అరే సత్యనారాయణ,నరేంధర్, తాటి శ్రీనివాస్, భేదద గోపాల్,రాజమల్లు,నాగన్న,వెయ్యి కండ్ల రవి,నందవేని పవన్ యాదవ్,బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.

## దెందుకూరులో ఘనంగా సంక్రాంతి రోజున రైతు బంధు సంబరాలు



మధిర జనవరి 16 ప్రజాపాలన ప్రతినిధి మధిర మండలం దెందుకూరు గ్రామంలో రైతులు పండుగ అయిన సంక్రాంతి పండగ రోజున దెందుకూరు గ్రామంలో ఘనంగా రైతు బంధు సంబరాలు చేసి.ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి రైతులు తమ సంతోషాన్ని తెలియచేసారు.గంగిరెద్దుల గజ్జల గలగలలు.కోడి పుంజుల కోట్లటాలు.రంగు రంగుల ముగ్గులతో.ఎడ్ల బండి పరుగులతో సంక్రాంతి శోభను సంబరాలు చేసి తెలియచేసారు.రైతులు పట్ల ముఖ్యమంత్రి గారికి ఉన్న చిత్తశుద్ధికి వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దెందుకూరు టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపీటీసీ అల్లు రమాదేవి.రైతు కన్వీనర్ రాజేంద్రప్రసాద్. రైతు బంధు జిల్లా సభ్యులు చుంచువిజయ్. కొల్లూరి శ్రీను,అల్లు అంకబాబు,మాదాల శరత్,అమిరినేని వెంకటేస్వరరావు,బుగ్గవీటి కిరణ్,మువ్వా పురుషోత్తం,ఉద్దండు,రాములు,చుంచు శ్రీను,సిరబోయన సత్యం,గుర్రం భాస్కర్,గుర్రం అచ్చియ,గుర్రం మాధవరావు,గుర్రం వీరయ్యచౌదరి,బిట్టు రామారావు,గోపతి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## 5వ వార్డు కౌన్సిలర్ కు కనుమ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



వికారాబాద్ బ్యూరో 16 జనవరి ప్రజాపాలన : సంక్రాంతి పండగ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ 5వ వార్డు కౌన్సిలర్ పలుగుట్ట ప్రవళిక కృష్ణ ఇంటికి వెళ్ళి మర్యాద పూర్వకంగా కలిసి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. కౌన్సిలర్ పిల్లల చదువుల గురించి ఆరాతీసి బాగా చదువు కోవాలని సూచించారు. కొత్రేపల్లి వార్డు అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటునందిస్తానని అన్నారు.

# ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తత ఆవశ్యకం

### జిల్లా ఎస్పి నంద్యాల కోటి రెడ్డి ఐపిఎస్



వికారాబాద్ బ్యూరో 16 జనవరి ప్రజా పాలన : ఆన్లైన్ మోసాల పట అప్రమత్తత ఆవశ్యకమని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమయంలో నేరగాళ్ల ధోరని పూర్తిగా మారిపోయిందని పేర్కొన్నారు. నేరగాళ్ళు అమాయక ప్రజలకు ఆశ చూపి తమ వలలో వేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు రు. మన చుట్టూ ప్రక్కల వాళ్ళలో గాని మన బందుమిత్రులల్లో ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతులలో మోసపోయినట్లు అయితే వారిని వెంటనే ఎన్ సి ఆర్ పి పోర్టల్ లో ఫిర్యాదు చేయించాలని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్లు 155260, డయల్ 100, 112 లకు కాల్ చేయాలని, విద్యార్థులు, ఉద్యోగులు, యువతి యువకులు సైబర్ నేరాల గురించి పూర్తిగా తెల్సుకొని గ్రామీణ ప్రాంత ప్రజలలో అవగాహన కల్గించి సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా చూడాలి అని జిల్లా ఎస్పి తెలిపినారు. తక్కువ ధరకే వాహనం.. సత్వరం రుణం, ఆరోగ్యకార్డులు అందిస్తాం.. రూ. కోట్ల విలువైన లక్కీ లాటరీ మీకే..! ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో ఉన్నతస్థాయి ఉద్యోగం.. పాన్ కార్డ్ కేవైసీ నవీనకరిస్తాం.. బ్యాంకు ఖాతా, ఓటీపీ చెబితే చాలు..!! అని కూపీ లాగుతున్న సైబర్ నేరగాళ్లు సామాన్యులను మోసం చేస్తున్నారు.బ్యాంకు ప్రతినిధిగా మాటలు కలుపుతూ సొమ్ము కాజేస్తున్నారు. కళ్లు మూసి తెరిచే లోపల మోసాలు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో అప్రమత్తంగా వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఏమాత్రం ఏమరుపాటు వహించినా మొదటికే మోసం వస్తుంది. కావున ప్రజలు ఇట్టి మోసాలపైనా దృష్టి కేంద్రీకరించాలని జిల్లా ఎస్పి పేర్కొన్నారు.

## వాసవి క్లబ్ సభ్యుని పుట్టిన రోజు సందర్భంగా దుప్పట్ల పంపిణీ



మంచిర్యాల బ్యూరో, జనవరి15, ప్రజాపాలన: వాసవి క్లబ్ సభ్యులు పడకంటి లింగమూర్తి పుట్టినరోజు సందర్భంగా వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో మంచిర్యాల రైల్వే స్టేషన్ ముందు శనివారం నిరుపేదలకు పులిహోర అన్నదానం తోపాటు మాస్కులు , దుప్పట్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమానికి దాతలుగా పడకంటి లింగమూర్తి , పడకంటి శ్రీనివాస్ సహకరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు ముక్త శ్రీనివాస్ , వాసవి క్లబ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దొంతుల ముఖేష్ , జోన్ ఛైర్మన్ కాచం సతీష్ , కొంకుముట్టి వెంకటేష్ , వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి నలమాసు ప్రవీణ్ , కపుల్స్ క్లబ్ అధ్యక్షులు గడ్డం రమాదేవి రమేష్ , వాసవి క్లబ్ ఇందారం క్లబ్ అధ్యక్షుడు చిలువేరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల ముసివేతతో కరోనా అంతం కాదు



మంచిర్యాల బ్యూరో, జనవరి 16, ప్రజాపాలన :విద్యాసంస్థల ముసివేతతో కరోనా అంతం కాదని , కరోనా పేరుతో పేద విద్యార్థులకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను దూరం చేస్తున్నయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రములోని అన్ని విద్యాసంస్థలకు ఈ నెల 30 వరకు పెంచిన సెలవులు ప్రకటించిన నిర్ణయాన్ని విరమించు కోవాలని డిమాండ్ చేశారు. వైన్స్ లను, షాపింగ్ మాల్స్, క్లబ్లు, సినిమా థియాటర్లు , ప్రజలు ఎక్కువగా గుమికూడి ఉండే ప్రాంతాలలో కరోనా వైరస్ ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశలు ఉన్నాయని అన్నారు. కరోనా రాకుండా నివారణ చర్యలు తీసుకోకుండా కేవలం విద్యాసంస్థలు ముసివేయడం వలన కరోనా వైరస్ అరికట్టడం సాధ్యం కాదని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరోనా వైరస్ ఎక్కువగా వ్యాప్తి చెందకుండా ప్రజలకు అవగాహన చేస్తూ, ఉచితంగా గ్రామాలలో మాస్కులు, శనిటైజర్ అందిస్తూ, ఉపాధి కోల్పోయిన ప్రజలకు అందరికి ప్రతి నెల నిత్యావసర సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పి.డి.ఎస్ బియ్యం స్వాదీనం చేసుకున్న ఎస్సై సతీష్



జన్నారం రూరల్, జనవరి16, ప్రజాపాలన : మండలంలోని రేండ్లగూడ వద్ద బాదావత్ రాజ్ కుమార్ అనే వ్యక్తి టాటా మేజిక్ వాహనం లో అక్రమంగా తరలిస్తున్న నాలుగున్నర క్వింటాళ్ల పి.డి.ఎస్ బియ్యాన్ని శనివారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పట్టుకుని వాహనం ను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.డి.ఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేసిన, నిలువ ఉంచిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు చట్టవ్యతిరేకమైన చర్యలు అరికట్టేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఐతే బదిలీ పై మండలానికి వచ్చిన ఎసై విధుల్లో చేరిన మొదటి రోజే అక్రమంగా తరలిస్తున్న పి.డి.ఎస్ బియ్యాన్ని పట్టుకోవడంతో చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేసేవారికి ఒక హెచ్చరిక జారీ చేసినట్లు అయ్యిందనే చర్చలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## ఎస్సి కార్పొరేషన్ చెక్కులు పంపిణీ చేసినఎమ్మెల్యే



జన్నారం రూరల్, జనవరి 16 , ప్రజాపాలన: మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామంలో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ కోవిడ్ నిభందనలు పాటిస్తూ శనివారం పార్యటించారు, కిష్టాపూర్ గ్రామానికి చెందిన గుంపుల రజిత భర్త సుధాకర్ ఎస్ సి కార్పొరేషన్ ద్వారా మంజూరు అయిన యూనిట్ కు సంబంధించిన చెక్కు లను అందిచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజారామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోట్ల రాజేష్ యాదవ్ మండల నాయకులు. కిష్టపూర్ అధ్యక్షులు అడేపు లక్ష్మినారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ లో కనుమ పండుగ సంబరాలు



వెల్గటూర్, జనవరి 16 ప్రజా పాలన (ప్రతినిధి) : వెల్గటూర్ మండలంలో కనుమ పండుగ సంబరాలు నోములు పసుపు కుంకుమ సాంప్రదాయబద్ధంగా ఆదివారం రోజు జరుపుకున్న మహిళలు సంక్రాంత్రి ముందు రోజు భోగిపండగా సంక్రాంతి పండగ మరుసటి రోజు కనుమ పండుగ సందర్భంగా వెల్గటూర్ మండల్ ఆర్యవైశ్య మహిళలు మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో సంక్రాంతి నోము అనంతరం కనుమ పండుగ రోజున మహిళలు వారి వారి గృహానికి ముత్తైదువలను ఆహ్వానించి పసుపు కుంకుమ ఇవ్వడం వారి ఆశీర్వచనం తీసుకోవడం తెలంగాణ సాంప్రదాయంలో భాగంగా నిర్వహించుకున్నారు. చిన్నపిల్లల నోము చిన్నారులను దుర్గామాతగా గౌరీదేవిగా భావించి వారి కాళ్ళకు పసుపు రాసి బొట్టు పెట్టి వారికి చిన్న చిన్న కానుకలు ఇవ్వడం సాంప్రదాయంలో భాగంగా వారి ఆశీర్వచనం తీసుకున్నారు. సౌభాగ్యంగా సుఖ సంతోషాలతో ఉండాలని మహిళలు ఒకరికొకరు పసుపుకుంకుమలు ఇచ్చుకున్నారు. కార్యక్రమములో గోలి యశోద, రేగొండ మల్లేశ్వరి,గుంత ధనలక్ష్మి, గుంత సులోచన, ఉప్పు గండ్ల పుష్ప, జెశెట్టి అరుణ, నరేంద్ర కమల, గోలి శ్యామల పెద్ది శ్రీలత, భార్గవి, గుంత దీప్తి, భాగ్యలక్ష్మి, ఒజ్జల భాగ్యలక్ష్మి, పెద్ది శ్రీలత, గోలి సంధ్య, నరేంద్రులశ్రీదేవి పాల్గొన్నారు.

## ఎం.నారాయణరావుపై సిడి విడుదల

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : మాజీ ఎమ్మెల్యే ఏం నారాయణరావు అభివృద్ధిపై ఆయన మంచిపని పై సంక్రాంతి పండుగ రోజు ఆయన నివాస గృహంలో పాటల సీడీని విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మన గురించి మనం అభివృద్ధి గురించి చెప్పలేదు మరి అంత సమయం కూడా మనకు ఉండదని అలా నా అభిమానులు ఈ రోజు రిలీజ్ చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు అభివృద్ధి కార్యక్రమాలపై ఏం చేసిన నాయకత్వంపై రూపొందించి చేయించడం గొప్ప విషయమని అన్నారు నా జన్మదినం సందర్భంగా నేను ఈ గ్రామంలో ఉండాలనే కారణంగా ఈ రోజు నాతో ఈ ఫిలిం జరిగిందని అన్నారు జన్మదినం రోజు ఈ గ్రామంలో ఉండటం లేదు అందుకే ఈ రోజు రిలీజ్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి రాజారత్నం పవన్ మాన్సింగ్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## మంచి అలవాట్లతో మెరుగైన సమాజం నిర్మించాలి

**పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షుడు పల్లా కొండలరావు**



బోనకల్, జనవరి 16 ప్రజాపాలన ప్రతినిధి: పిల్లలకు మంచి అలవాట్లు నేర్పడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించొచ్చని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. శనివారం చొప్పకట్లపాలెం యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో జరిగిన సంక్రాంతి క్రీడల బహుమతి ప్రధాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చొప్పకట్లపాలెం యూత్ కమిటీ ఆధ్వర్యంలో 13,14,15 తేదీలలో కబడ్డీ, వాలీబాల్, క్విజ్, ముగ్గులు, పాటలు, డాన్స్ వంటి క్రీడా, సాంస్కృతిక, వైజ్ఞానిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. పోటీలలో విజేతలకు పల్లా కొండలరావు, బోయన విజయ, ఆవుల ఉపేందర్ లు బహుమతులు అందజేశారు. సాతెల్లి నవీన్ అధ్యక్షతన జరిగిన సభలో పల్లా కొండలరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలలో ఉన్న మంచిని కాపాడుకోవాలని, కార్పొరేట్, వినిమయ పోకడలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఖమ్మం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ బోయన విజయ మాట్లాడుతూ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా యువత ఐక్యంగా రాజకీయాలకతీతంగా మంచి కార్యక్రమాలు చేస్తున్నారని వారిని అభినందించారు. ముగ్గుల పోటీల్లో అత్యధికంగా మహిళలు పాల్గొనడమే గాక స్ఫూర్తి దాయకమైన రంగవల్లులను తీర్చిదిద్దడం సంతోషంగా ఉందనన్నారు. యూత్ నాయకుడు ఆవుల ఉపేందర్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో, ఆటలలో మహిళల పాత్ర పెరగాలని కోరారు. తమ కార్యకలాపాలను విజయవంతం చేసేందుకు ఆర్థిక, హార్దిక సహకారం అందించిన వారికి యూత్ కమిటీ తరపున సాతెల్లి నవీన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సగాని గోపి, బోయినపల్లి నవీన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ,సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చెసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్





బీరుపూర్, జనవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ నరసింహులపల్లి కొల్వాయి కండ్లపల్లి క్లస్టర్ పరిదిలోని గ్రామాలకు చెందిన 37 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి షాదిముభారక్ ద్వార మంజూరైన 37 లక్షల 4 వేల 292 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మండలానికి చెందిన 9 మంది లబ్దిదారులకు సీఎం సహయనిధి ద్వార మంజూరైన 5 లక్షల 64 వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ కేడిసిసి జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్ రావు జిల్లా రైతు బందుసమితి మెంబర్ కోలుముల రమణ వైస్ ఎంపీపీ బలుమూరి లక్ష్మణ్ రావు ప్యాక్స్ ఛైర్మన్ పోల్సాని నవీన్ రావు మండల పార్టీ అధ్యక్షుడు నారపాక రమేష్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నల్ల మహిపాల్ రెడ్డి మెరుగు రాజేశం ముక్క శంకర్ వెంకటేష్ యాదవ్ గాజర్ల రాంచంద్రం గౌడ్ వివిధ గ్రామాల సర్పంచులు రిక్కల ప్రభాకర్ ఘర్షకుర్తి శిల్పరమేష్ పర్వతం రమేష్ అజ్మీర ప్రభాకర్ బోడ స్వప్న ఏలగందుల లక్ష్మీఅశోక్ ఏసు బందెల మరియా చుంచు శారద సిపతి రమేశ్ చిక్రం సుగుణ ఎంపీటీసీలు ఎడ్ల సృజన రంగు లక్ష్మణ్ నారపాక రమ నాయకులు చుంచు నరేందర్ బోడ సాగర్ బందెల రాజేశం ఏలగందుల అనీల్ చిక్రం మారుతి తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధును వెంటనే మంజూరు చేయాలి: బీజేపీ



బీరుపూర్, జనవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ వెంటనే దళితబంధును మంజూరు చేయాలని బీరుపూర్ మండల్ పర్యటనలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ కు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లడంతో సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకాన్ని ప్రారంభించి ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించి హుజురాబాద్ ఎలక్షన్ ముగిసిన తర్వాత దళితబంధు గురించి ఎలాంటి ఉసు లేకుండ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని బీజేపీ నాయకులు వాపోయారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు ఎనగందుల చంద్రశేఖర్ సబ్బ దేవరాజం బోరే నగేష్ కందుకూరి లక్ష్మణ్ గొస్కుల రాకేష్ దవనపెల్లి గంగాధర్ ఆరేళ్ల తిరుపతి దళిత మోర్చా అధ్యక్షుడు నారపాక ప్రభాకర్ నారాపాక అనిల్ వెలుగు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచార బస్సుయాత్రను ప్రారంభించిన పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



ఇబ్రహీంపట్నం జనవరి 16 ప్రజాపాలన ప్రతినిధి :సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు తుర్కయాంజల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులు, కళాకారులతో కూడిన బస్సుయాత్రను పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు గారు, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ లు పార్టీ జెండా ఊపుతూ బస్సుయాత్రను ప్రారంభించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు గారు మాట్లాడుతూ నేడున్న సంక్లిష్టమైన రాజకీయ పరిస్థితుల్లో ఈ నెల 22 నుండి 25 వరకు మూడు రోజుల పాటు తుర్కయాంజల్ లో జరిగే సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందని, ఇప్పటికే మహాసభల ఏర్పాట్లు అత్యంత జయప్రదంగా సాగుగుతున్నాయని ప్రతి మూడు సంవత్సరాలకోసారి జరిగే సిపిఎం మహాసభల్లో ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న రాజకీయ,ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, పరిస్థితులపై ప్రధానమైన చర్చలు జరుగుతాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన వాగ్దానాలు, అనుసరిస్తున్న విధానాలపై పార్టీ నాయకత్వం పెద్ద ఎత్తున చర్చించి పోరాటాలకు ప్రజల్ని మరోమారు సిద్దం చేసేందుకే ఈ బస్సుయాత్రను ప్రారంభిస్తున్నామని, ఈ ప్రచార యాత్ర నేటి నుండి వారం రోజుల పాటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ స్థాయిలో అన్ని గ్రామాల్లో పర్యటించి పాలకవర్గాల విధానాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. అంతే కాకుండా ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో పాటు జిల్లాలో ఉన్న స్థానిక సమస్యలను ఈ మహాసభల్లో చర్చించి ప్రజా ఉద్యమాలపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించడంతో పాటు పార్టీ నిర్మాణం, ప్రజాపునాధిని విస్తరించేందుకు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పూర్తి స్థాయిలో చర్చించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, కార్యదర్శివర్గ సభ్యులు పగడాల యాదయ్య, బి.సామెల్, యం. చంద్రమోహన్, డి.జగదీష్ జి.కవిత, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.కిషన్, ఇ.నర్సింహా, ఏ. నర్సింహా, కె.జగన్, గోరెంకల నర్సింహా, తులసీగారి నర్సింహా, ఐ.భాస్కర్, కె.శంకర్, కె.శ్రీరామ్ మూర్తి, బి.శంకరయ్య,కె.వెంకటకృష్ణ, డి.శ్రీధర్, ప్రజనాట్య మండలి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు యం.జె వినోద్ కుమార్, జీ. గణేష్,ప్రకాష్ కారత్,బి.శంకర్, కె.సత్యం, రవిందర్ రావ్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికుల కాలమానం ను ఆవిష్కరించిన ఖేడ్ శాసన సభ్యులు






హైదరాబాద్ 16 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: కల్లు గీత కార్మికుల కాలమానం 2022 ను ఆవిష్కరించిన ఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి. ఆదివారం నాడు సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గీత కార్మికుల కాలమానం 2022 ను స్థానిక శాసనసభ్యుడు మహారెడ్డి భూపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం అధ్యక్షుడు కార్యదర్శి సంఘం సభ్యులతో పాటు నిజాంపేట్ గ్రామ సర్పంచ్ జగదీశ్వరా చారి,అంజగౌడ్,రవిందర్‌నాయక్ పాల్గొన్నారు.

## స్థల దాతను అభినందించి సన్మానించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, జనవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణం 7వ వార్డు ఆర్.టి నగర్ రోడ్ నెంబర్ 9 లో మురుగునీరు బయటికి వెళ్లే మార్గం లేక స్థానిక వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనగా స్థానిక వార్డుకు చెందిన బత్తుల శంకర్ 5 లక్షల విలువగల తనకున్న భూమి డ్రైనేజీ నిమిత్తం మున్సిపల్ కు అందజేయగా సామాజిక దృక్పథంతో ముందుకువచ్చి డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపిన శంకర్ ను ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ శాలువతో ఘనంగా సన్మానించారు. స్థానిక కౌన్సిలర్ వల్లేపు రేణుకమొగిలి సమస్య పరిష్కారానికి చొరవ చూపిన కౌన్సిలర్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ కౌన్సిలర్లు బొడ్ల జగదీష్ వారణాసి మల్లవ్వ తిరుమలయ్య అడువాల లక్ష్మణ్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు



బోనకల్ జనవరి 16 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని వివేకానంద యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం రోజున మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కబడ్డీ పోటీలకు ముఖ్యఅతిథిగా మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు పాల్గొని ముందుగా వివేకానంద చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి, పోటీలను ప్రారంభించారు. వారితో పాటు గ్రామ సర్పంచ్ భూక్యా సైదా నాయక్, ఎంపీటీసీ గుగులోత్ రమేష్, మాజీ జెడ్పిటిసి భానోత్ కొండ, ఉప సర్పంచ్ యార్లగడ్డ రాఘవ వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి మొదట, రెండోవ, మూడవ, నాలుగవ బహుమతులు అందజేయనున్నట్లు వివేకానంద యూత్ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, కబడ్డీ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత





జగిత్యాల, జనవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల రూరల్ మండల్ తాకళ్లపల్లి గ్రామానికి చెందిన బోనగిరి అరుణకు సీఎం సహాయనిధి ద్వారా మంజురైన 2 లక్షల 50 వేలు మరియు 24 వేల రూపాయల చెక్కును బొడేగే రమేష్ కు లబ్దిదారులకు ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన బోనగిరి లచ్చం కచ్చు కొండయ్య బీరయ్య అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జెడ్పీ చైర్పర్సన్ పరామర్శించారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## మా సంస్కృతి

నేత వృత్తికి సంబంధించిన పనిముట్లు అన్నిటినీ శుభ్రంగా కడిగి, కాస్త సున్నం, జాజుతో అలంకరణ చేసి, మామిడి తోరణాలు కట్టి, మట్టితో చేసిన వినాయకుడి విగ్రహం ప్రక్కన పెట్టేవాళ్లం. బాదం ఆకులు లేదా పాలాకులు (బాదం చెట్టు ఆకులు), మర్రి ఆకులు లేదా తేకుటాకులపై మట్టితో చేసిన వినాయకుడి విగ్రహాన్ని పెట్టి రకరకాల అడవి, గడ్డి పూలతో అలంకరించే వాళ్లం. మొక్కజొన్న కంకులు, ఆకుపచ్చ దోసకాయలు తప్పనిసరిగా పక్కన పెట్టేవాళ్లం. చదువుకునే పుస్తకాలు, కాపీలు, పెన్నులు శుభ్రపరిచి దేవుడి పక్కన పెట్టేవాళ్లం. అమ్మ బీడీల ఆకు కత్తిరించే కత్తెర కూడా దేవుడి పక్కన పెట్టేది.

ఆ రోజు ఏనుగు పాదాల చిహ్నాలుగా వాకిట్లో, ఇంట్లో సున్నంతో, జాజుతో గుండాలు వేసేవాళ్లు. ఆ రోజు ఒక్కపొద్దుతో వంట చేసే వారు. ఆనాటి వంటల్లో నూనె పోసేవారు కాదు. నూనె పోయకుండా వండే ఆ వంటలో కొన్ని ప్రత్యేకమైన చెట్ల ఆకులు, బెండకాయలు, సాంబారు లాగా చేసేవారు. ఉండ్రాళ్లు ప్రత్యేకంగా చేయడంతో పాటు చేత్తో చేసిన సేమ్యాలు, బెల్లంతో, చక్కెరతో పాయసం చేయడం ఆనాటి ప్రత్యేకత.

సాయంత్రం ఒక్కపొద్దు విడిచేవారు. ఆ రోజు చంద్రున్ని చూడకూడదని చూస్తే శ్రీకృష్ణుడి లాగా కష్టాలు, నిందలు మోయాల్సి వస్తుందని చెప్పేవారు. సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లనిచ్చే వారు కాదు. అయినా తప్పించుకొని ఊళ్లో పెట్టిన వినాయకులను చూడ్డానికి వెళ్లేవాళ్లం. ఎందుకో తెలియదు కాని చీకటి కాగానే వినాయక చవితి రోజున ఇతరుల ఇళ్లపై కొన్ని రాళ్లు వేసేవాళ్లం. బహుశా ఇంటివాళ్లు తిట్టడంతో చవితి చంద్రుణ్ణి చూసిన తరువాత పడే నిందలకు ప్రతీకగా దాంతో ముగించే వారేమో.

1950 దశకం నుండి జగిత్యాల కూరగాయల మార్కెట్ వెనక మ్యాన గంగారాం యింటిపక్కన పద్మశాలి కులస్థులు కలిసి వినాయకుని విగ్రహం పెట్టేవారు. ఊరంతటికీ వీధుల్లో పెట్టే వినాయక విగ్రహం అదొక్కటే. అక్కడ వినాయకున్ని అంపే దాకా నవరాత్రులు, భజనలు, బుర్రకథలు, సాంస్కృతిక కార్యక్రమాలు సాగేవి. ఆసక్తిగా చూసేవాళ్లం. మచ్చ గంగారాం, అతని తమ్ముడు మచ్చ లక్ష్మి నర్సయ్య, లక్ష్మీకాంతం, అలిశెట్టి మహరాజు మొదలైన వాళ్లు ఈ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే వారు. లక్ష్మి నర్సయ్య నర్సింహావతారం నాటకంలో హిరణ్య కశపుని వేషం వేసేవాడు. వినాయక విగ్రహాన్ని అలిశెట్టి మహరాజు మట్టితో దూది మిక్స్ చేసి తయారు చేసేవాడు. గత నలభయి ఏళ్ళలో ఇపుడీ విగ్రహాలు 300 దాకా పెరిగాయి. ప్రతివాడకు, సంఘానికి, కులానికి ఒకటి చొప్పున వ్యాప్తి చెందాయి. పద్మశాలీలు మిల్లు కార్మికులుగా బొంబాయి వలస వెళ్లి అక్కన్నించి కార్మికవర్గ చైతన్యంతో పాటు వినాయక చవితి పండగను, ఆర్.ఎస్.ఎస్. శాఖను నిజామాబాద్, ఆర్మూర్, మెట్‌పెల్లి, కోరుట్ల, జగిత్యాల ప్రాంతాలకు తెచ్చారు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



యాదాద్రి భువనగిరి జిల్లా 16 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. భువనగిరి లోని నవ్య నర్సింగ్ హోం డాక్టర్.పద్మజా సంతాన సాఫల్య కేంద్రం సహకారంతో సంక్రాంతి పండుగ సందర్భంగా జీనియస్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో 16 తేదీన ఉదయం ముగ్గుల పోటీలను నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన యువతులు మహిళలు ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పాల్గొని ఆవరణం అంతా రంగులతో నింపారు. పోటీలో ప్రథమ ద్వితీయ బహుమతులతో పాటు పలువురికి ప్రోత్సాహక బహుమతులను నిర్వాహకులు అందజేశారు.

## లలితాంబికరాజా రాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో ముగ్గులు పోటీలు





మధిర జనవరి 16 ప్రజా పాలన ప్రతినిధి : ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళ పాడు గ్రామం లో వేం చేసియున్న శ్రీ లలితాంబికా రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో డీసీసీబీ డైరెక్టర్ శ్రీ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి మరియు చెరుకూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలలో ప్రథమ, ద్వితీయం, తృతీయ బహుమతులను గ్రామస్తుల సహకారం తో అందివ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో న్యాయనిర్నేతలుగా శ్రీమతి యడ్లపల్లి నటరాజ్ కుమారిటీచర్ డాక్టర్ శ్రీమతి పాతూరి పద్మావతి మరియు శ్రీమతి తుమ్మలపూడి గీతీకా కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కలపాడు లో వేసి ఉన్న లలిత రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో ముగ్గుల పోటి నిర్ణయించటం అమ్మవారి దీవెనలు ముగ్గుల పోటి నిర్ణయించటం అమ్మవారి దీవెనలు అందరికీ ముగ్గుల పోటి నిర్ణయించటం అమ్మవారి దీవెనలు అందరికీ ఉంటాయని వారు తెలిపారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ప్రదానం కూడా జరిగింది. గ్రామ సర్పంచ్ శ్రీమతి కూరపాటి సుందరమ్మ ఎంపీటీసీ శ్రీమతి కూరపాటి యశోద వైస్ ప్రెసిడెంట్ శ్రీ అయిలూరి నాగిరెడ్డి మాజీ ఎంపీటీసీ శ్రీమతి శీలం అక్కమ్మ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా అళ్ళపాడులో ముగ్గులు పోటీలు





బోనకల్ జనవరి 16 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ మహిళలకు మన గ్రోమోర్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మన గ్రోమోర్ మేనేజర్ మరీదు పుల్లయ్య మాట్లాడుతూ గ్రామంలోని రైతులు అందరూ పాడిపంటలతో కళకళలాడాలని, సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. అనంతరం ఈ ముగ్గులు పోటీలో గెలుపొందిన వారికి గ్రామ సర్పంచ్ మరియు తిరుపతి రావు చేతులమీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతి ఏసు జ్యోతి, రెండో బహుమతి వెంకటేశ్వరమ్మ, మూడో బహుమతి అల్లిక వెంకటలక్ష్మి మరియు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండి నాగేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ బండి పుల్లయ్య, డివైఎఫ్ఐ కార్యకర్తలు మరీదు శ్రీను, శ్రీకాంత్ అర్వపల్లి నరేష్, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు మర్రి సాయికుమార్, కొంచెం నవీన్ , మన గ్రోమోర్ మేనేజర్ మరీదు పుల్లయ్య మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకు వెళ్తా: లింగాల కమల్ రాజు



మధిర జనవరి 16 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో టి ఎస్ యు టి ఎఫ్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో లో ఉపాధ్యాయుల సమస్యలపై లింగాల కమల్ రాజు ను కలిసి వినతి పత్రం అందజేసిన ఈ సమస్యలపై సీఎం దృష్టికి తీసుకొని మంత్రిగారి దృష్టికి తీసుకొని పరిష్కరించగలరని ఉపాధ్యాయ సంఘాలు కోరేప్రభుత్వ ఉత్తర్వులు 317 వలన ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుల సమస్యా పరిష్కారంలో జిల్లా మంత్రివర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ శ్రీ గౌ. లింగాల కమల్ రాజు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్%ఋఖఖీ% మధిర డివిజన్ సీనియర్ నాయకులు ఆంజనేయులు, లక్ష్మణరావు, నాగూర్ వలి, వీరయ్య,%+దీమీ%రాణి ఆధ్వర్యంలో బాధిత ఉపాధ్యాయులు వినతి పత్రం అందించారుఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇప్పటికే నా దృష్టికి వచ్చాయని జీవో అమలు లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న 13 జిల్లాల స్పౌజులను పూర్వపు జిల్లాలో చేర్చడంలో, దూరప్రాంతాల్లో ఇబ్బందులు పడుతున్న మహిళా ఉపాధ్యాయులు, స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు.. సంబంధిత విషయాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.అంతకుముందు నాయకులు, బాధిత ఉపాధ్యాయులు మాట్లాడుతూ పండగ పూట పిల్లలు, కుటుంబాలతో సంతోషంగా ఉండవలసిన ఈ రోజుల్లో తీవ్ర మానసిక వేదనతో బాధపడుతున్నామని స్థానికత ప్రామాణికంగా చూడాలని, ఉపాధ్యాయుల నుండి వచ్చిన వేలాది అప్పీళ్ళను పరిష్కరించాలని, భార్య భర్తల ను వారివారి పూర్వపు జిల్లాలకు చేర్చి ఉపాధ్యాయుల్లో నెలకొన్న మానసిక ఆందోళనను పోగొట్టాలని వారు కోరారుఈ కార్యక్రమంలో %ఖఖీ% నాయకులు చిన్ని, కొండలరావు, ఇబ్రహీం, సురేష్, డి.రమేష్,హసీనా బేగం విజయలక్ష్మి, రమాదేవి, హేమలత, రోజి, రమణమ్మ, స్వర్ణ లత, శివపార్వతి, , శివరామకృష్ణ,అర్జున్, కె.రమేష్,చాంద్ పాషా, వెంకటరావు, బాబురావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందాపురం ఏ గ్రామంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**ముఖ్య అతిథిగా టిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు పాల్గొన్నారు**





బోనకల్ , జనవరి 16 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామంలో సంక్రాంతి సంబరాలు గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా టీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు పాల్గొని గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. పండుగ సందర్భంగా గ్రామంలో జరిగిన వివిధ ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి డా.కోట రాంబాబు బహుమతులు అందజేశారు. అనంతరం ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో ఇచ్చిన రెండు క్రికెట్ కిట్ లను డా.కోట రాంబాబు చేతుల మీదుగా గ్రామ యూత్ కి అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాగం శ్రీనివాస్ రావు, టీఆరెఎస్ పార్టీ నాయకులు బాగం నాగేశ్వరరావు, బాగం సాయి ప్రసాద్, కావూరి శంకరరావు, షేక్ ఫకీర్ సాహెబ్ , వడ్డిబోయిన పెద్ద చుక్కయ్య , బుసిపోగు తిరుపతిరావు, సతీష్ , బాగం చలపతి, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి లో ముగ్గుల పోటీల్లో పాల్గొన వారికి బహుమతి ప్రధానం చేసిన నవ్య ఫౌండేషన్ కార్యదర్శి మడుపు వేణుగోపాలరావు



ఇబ్రహీంపట్నం జనవరి 15ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం పరిదిలో లింగం పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ వినోద మూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నవ్య పౌండేషన్ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాలరావు హాజరై వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళా మణులు ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరూ ముగ్గులు వేసి వారి నైపుణ్యాన్ని చాటుకున్నారు అని అయన అన్నారు నవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత తరగతులు నిర్వహిస్తున్నాం అన్నారు అదే కాకుండా కంప్యూటర్ కుట్టు మిషన్ మా దగ్గరికి వచ్చి శ్రద్ధ ఉన్నవాళ్లు మా దగ్గరికి వచ్చి శిక్షణ నేర్చుకోవాల్సింది గా ఆయన కోరారు. మా ఫౌండేషన్ తరఫున ప్రజెంటేషన్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినోద మూర్తి మాజీ సర్పంచ్ మహేందర గేల్ పొందిన నర్ల రజిత, పసుల నవ్య, బత్తుల విజయ లక్ష్మి, వార్డు సభ్యులు ఐలేశ్ నాగరాజు, శ్రీ కాంత్, యాదగిరీ, రమేశ్, బత్తుల ప్రభాకర్ రెడ్డి, బత్తుల శ్రీనువస్ రెడ్డి గ్రామ సర్పంచ్ వినోద మూర్తి, మహేందర్, , సోమయ్య, మల్లేశ్ తదితరులుపాల్గొన్నారు.

## రాజీవ్ యూత్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ప్రారంభించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర జనవరి 16 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రాజీవ్ యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను శనివారం నాడు మధ్యాహ్నం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు దంపతులు ప్రారంభించారుఅనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో పాల్గొంటున్న అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ పండుగ రోజున ముగ్గుల పోటీలు రూపం లో అందరూ ఒక్కచోట కలుసుకోవడం సంతోషకరమైన విషయమని అన్నారు..ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావు , జిల్లా నాయకులు మొండితోక జయకర్ , ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు , మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కొఠారి రాఘవరావు , కంభంపాటి కిరణ్ , దేవినేని శ్రీనివాసరావు , లంకెమళ్ల నాగేశ్వరరావు , దోర్నాల సువర్ణక్రిష్ణ , కొత్తపల్లి ఉదయ్ కిరణ్ , రాజీవ్ యూత్ సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కొండం రాజు పార్థివ దేహానికి నివాళు లర్పించిన సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్



బోనకల్ ,జనవరి 16 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామంలో జొన్నలగడ్డ కొండం రాజు ఆదివారం తెల్లవారు జామున గుండెపోటు రావడంతో మరణించినారు.వారి పార్థివ దేహానికి గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి సర్పంచి కొమ్మినేని ఉపేందర్ ,రైతు సమన్వయ కమిటీ సభ్యులు షేక్ జానీ , టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జున రావు, వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వట్టికొండ రాము ,పొందూరు రాంబాబు, పోతన బోయిన కృష్ణ, గుండగాని రాంబాబు, సత్యం,నరసయ్య సీనియర్ నాయకులు బోయినపల్లి నాగయ్య , సరికొండ వెంకటపతి రాజు, చేబ్రోలు రవి తదితరులు పాల్గొన్నారు.

## మట్టా ఆరోగ్యమ్మకు నివాళులర్పించిన టిఆర్ఎస్ నాయకులు..



తల్లాడ, జనవరి 16 (ప్రజాపాలన న్యూస్ ): టిఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మాతృమూర్తి ఆరోగ్యమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ మండలం లోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు, ఎంపీటీసీ గోవిందు విజయమ్మ భర్త గోవిందు శ్రీనివాసరావు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్. యాకూబ్ పాషా హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్ ను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తమ సంతాప, సానుభూతిని వ్యక్తం చేశారు.



# మెగా హీరో ఓ స్ట్రాంగ్ రీ ఎంట్రీ



ఒక వ్యక్తి యాక్సిడెంట్ నుండి బయట పడటం అంటే ఖచ్చితంగా మళ్లీ పుట్టినట్లే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రాణాపాయ స్థితి నుండి బయట పడ్డ వ్యక్తి కొత్త జీవితంను చాలా స్ట్రాంగ్ గా మొదలు పెట్టాల్సి ఉంటుంది. అప్పుడే అంతా కూడా అతడి యొక్క గొప్పతనం గురించి మాట్లాడుకుంటూ ఉంటారు. అందుకే సాయి ధరమ్ తేజ్ యాక్సిడెంట్ తర్వాత తన కెరీర్ ను ఇంతకు ముందు కంటే మరింత స్ట్రాంగ్ గా మల్చుకునే ప్రయత్నం చేస్తున్నట్లుగా చెప్పుకొచ్చాడు. దాదాపు మూడు నాలుగు నెలల పాటు బెడ్ కే పరిమితం అయ్యి పూర్తి విశ్రాంతి మూడ్ లో ఉన్నా కూడా సాయి ధరమ్ తేజ్ బరువు పెరగకుండా మునుపటి లుక్ లోనే ఉన్నాడు.సాయి ధరమ్ తేజ్ లుక్ మరియు ఆయన స్టైల్ విషయంలో ఏమాత్రం మార్పు రాలేదు అని నిరూపించేలా తాజా ఫొటోలు ఉన్నాయి. మెగా హీరో సాయి ధరమ్ తేజ్ తాజాగా ఈ ఫొటోను షేర్ చేసి... తిరోగమనం కంటే పునరాగమనం ఎల్లప్పుడూ బలంగా ఉంటుంది అనే కొటేషన్ ను జత చేశాడు. అతడు రీ ఎంట్రీని ఎంత స్ట్రాంగ్ గా కోరుకుంటున్నాడో దాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. జీవితాన్ని జయించినట్లుగా అతడు చావును జయించాడు. అత్యంత ప్రమాదకర స్థాయి నుండి అతడు పూర్తిగా కోలుకుని సాధారణ స్థితికి వచ్చాడు. కనుక ఇప్పుడు అతడు మంచి రీ ఎంట్రీ ఇస్తే మెగా ఫ్యాన్స్ మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరు కూడా ఆయన్ను ఆకాశానికి ఎత్తుతారు. హీరో సాయి ధరమ్ తేజ్ గత చిత్రం రిపబ్లిక్ తో మంచి పేరును దక్కించుకున్నాడు. కమర్షియల్ గా ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. కాని నటుడిగా మంచి మార్కులు తెచ్చి పెట్టింది అనడంలో సందేహం లేదు. రిపబ్లిక్ విడుదల సమయంలోనే ఈయనకు యాక్సిడెంట్ అయ్యింది. అప్పటి నుండి మళ్లీ షూటింగ్ లో తేజ్ జాయిన్ అవ్వలేదు. ఎట్టకేలకు మళ్లీ ఈయన షూటింగ్ లో జాయిన్ అవ్వబోతున్నట్లుగా తాజా ట్వీట్ తో తేలిపోయింది. కార్తీక్ వర్మ దన్ను దర్శకత్వంలో ఈయన సినిమా రూపొందుతుంది. ఇప్పటికే సగానికి పైగా చిత్రీకరణ పూర్తి అయ్యింది. సినిమా ను సమ్మర్ లో విడుదల చేసేలా షూటింగ్ ను ముగించే ప్రయత్నాలు చేస్తున్నారట. సమ్మర్ కాకుంటే ఈ ఏడాది చివరి వరకు అయినా సాయి ధరమ్ తేజ్ 15వ సినిమా విడుదల అయ్యే అవకాశం ఉంది

## మహేష్ డేట్ ఖబ్జా చేసిన మెగాస్టార్




కరోనా థర్డ్ వేవ్ తో మళ్లీ సినిమాల విడుదల తేదీల విషయంలో గందరగోళ వాతావరణం నెలకొంది. సంక్రాంతికి విడుదల అవ్వాల్సిన సినిమాలు వాయిదా పడ్డాయి.. ఆ సినిమాలు ఎప్పటికి విడుదల అవుతాయో క్లారిటీ లేదు. ఇక ఫిబ్రవరిలో ఆరు ఏడు పెద్ద చిన్న సినిమాలు విడుదల తేదీలను ఇప్పటికే ప్రకటించారు. పరిస్థితి చూస్తుంటే ఫిబ్రవరిలో సినిమాల విడుదలకు కరోనా అనుకూలించే అవకాశం లేదు. మార్చి వరకు కరోనా థర్డ్ వేవ్ ఉంటుందని టాక్ వినిపిస్తుంది. దాంతో ఫిబ్రవరి సినిమా లు కూడా రీ షెడ్యూల్ అవుతున్నాయి. ఫిబ్రవరి మొదటి వారంలో విడుదల అవ్వాల్సిన ఆచార్య సినిమాను వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. కొత్త విడుదల తేదీ విషయంలో ప్రస్తుతం ఆసక్తికర చర్చ జరుగుతోంది.ఆచార్య ను ఏప్రిల్ 1వ తారీకున విడుదల చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఏప్రిల్ 1వ తేదీన మహేష్ బాబు సర్కారు వారి పాట చిత్రంను విడుదల చేయబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటించారు. కాని ఇప్పుడు షూటింగ్ పూర్తి అవ్వక పోవడంతో పాటు ఇతర కారణాల వల్ల ఆ సినిమా ఏప్రిల్ 1వ తారీకున రావడం సాధ్యం కాదని భావిస్తున్నారు. ఈ సమయంలో ఆ తేదీలో ఆచార్యను విడుదల చేయబోతున్నట్లుగా వార్తలు రావడంతో మహేష్ బాబు మూవీ మళ్లీ వాయిదా పడ్డట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆచార్య సినిమా మాత్రమే కాకుండా భీమ్లా నాయక్ ను కూడా రీ షెడ్యూల్ చేయడం జరిగింది. మార్చి చివరి వారంలో లేదా ఏప్రిల్ మూడవ లేదా నాల్గవ వారంలో విడుదల చేసేందుకు గాను ఏర్పాట్లు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆచార్య సినిమా కు కనీసం రెండు వారాల ముందు లేదా వెనుక అన్నట్లుగా భీమ్లా నాయక్ విడుదల ఉంటే బాగుంటుందనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. మహేష్ బాబు సర్కారు వారి పాట దసరా వరకు విడుదల అవుతుందో లేదా ఆ తర్వాతే విడుదల అవుతుందో చూడాలి. ఫిబ్రవరిలో విడుదల అవ్వాల్సిన సినిమాలన్నీ కూడా ఏప్రిల్ లేదా మే నెలల్లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక ఆర్ ఆర్ ఆర్ మరియు రాధే శ్యామ్ సినిమా లు మొత్తం థర్డ్ వేవ్ పూర్తి అయ్యి దేశం మొత్తం థియేటర్లు ఫుల్ రన్ లో ఉన్నప్పుడు రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయంటున్నారు.

## రానున్న రోజుల్లో నితిన్ నుంచి క్రేజీ మ్యూజిక్ ఆల్బమ్.!




మన టాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ హీరోగా ప్రస్తుతం కొన్ని ఆసక్తికర సినిమాలు సిద్ధం అవుతున్నాయి. తన మేకోవర్ పరంగానే కాకుండా స్ట్రాంగ్ కంటెంట్ తో నితిన్ సిద్ధం అవుతున్నాడు. మరి ఇదిలా ఉండగా ఆల్ మోస్ట్ నితిన్ సినిమాల అన్ని మ్యూజిక్ ఆల్బమ్స్ కూడా మంచి హిట్ అయ్యినవి ఉన్నాయి.ఇంకా మ్యూజికల్ బ్లాక్ బస్టర్ హిట్స్ అయ్యినవి కూడా ఉన్నాయి. అయితే మరి రానున్న రోజుల్లో వీటన్నిటినీ మించిన మ్యూజిక్ ఆల్బమ్ రాబోతుంది అని ఇప్పుడు ఫిక్స్ అయ్యింది. సౌత్ ఇండియాస్ టాప్ మ్యూజిక్ డైరెక్టర్స్ లో హారీష్ జై రాజ్ మ్యూజిక్ కి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది.తాను ఇప్పటి వరకు ఎన్నో మెమొరబుల్ ఆల్బమ్స్ ని మ్యూజిక్ లవర్స్ కి అందించాడు. ఇప్పుడు టాలెంటెడ్ కంపోజర్ ఫైనల్ గా నితిన్ కి మ్యూజిక్ ఇవ్వబోతున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. లేటెస్ట్ గా సోషల్ మీడియాలో నడిచిన చిన్న కన్వర్జేషన్ తో ఇది కన్ఫర్మ్ అయ్యింది. దీనితో ఈ క్రేజీ కాంబో పై ఇప్పుడు నుంచే మంచి అంచనాలు స్టార్ట్ అయ్యాయి.

# బంగార్రాజు... ఊహించిందే జరిగింది




నాగార్జున మరియు నాగ చైతన్య లు కలిసి నటించిన బంగార్రాజు సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతికి ఆర్ ఆర్ ఆర్ మరియు రాధే శ్యామ్ సినిమాలతో పాటు ఇంకా పలు పెద్ద సినిమాలు వస్తాయని అంతా భావించారు. కాని ఆ సినిమాలకు కరోనా థర్డ్ వేవ్ ప్రభావం తగిలింది. ఉత్తర భారతంలో ఆ సినిమాలు విడుదల అవ్వాల్సి ఉంది. అక్కడ భారీ ఎత్తున కరోనా కేసులు ఉన్నాయి కనుక ఆంక్షలు విధించారు. దాంతో అక్కడ సినిమాల విడుదల కష్టంగా మారింది. అందుకే రాధేశ్యామ్ మరియు ఆర్ ఆర్ ఆర్ సినిమా లు వాయిదా పడ్డాయి. ఆ సినిమాలు వాయిదా తో బంగార్రాజు సినిమా ను జెట్ స్పీడ్ తో ముగించి విడుదలకు సిద్దం చేయడం జరిగింది. బంగార్రాజు సినిమాకు విడుదల తేదీ ప్లస్ అని చెప్పుకోవాలి. సినిమా ఫలితంతో సంబంధం లేకుండా వసూళ్లు నమోదు అవుతాయని అంతా భావించారు. సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో భారీ వసూళు నమోదు అవుతున్నాయి. సినిమా మొదటి రోజు వసూళ్లు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. మొదటి ఆట కాస్త డల్ గా అనిపించినా టాక్ పాజిటివ్ గా రావడం మరియు మెల్ల మెల్లగా సినిమా గురించిన చర్చ జరగడం వల్ల రెండవ ఆట నుండి వసూళ్లు పెరిగాయి. మొదటి రోజు మొదటి ఆట మినహా మిగిలిన మూడు ఆటలకు కూడా మంచి వసూళ్లు నమోదు అయ్యాయి. ఓవరాల్ గా మొదటి రోజు ఆశించిన స్థాయిలో ఓపెనింగ్స్ బంగార్రాజుకు దక్కినట్లుగా మేకర్స్ చెబుతున్నారు. ఇక బంగార్రాజు మొదటి రోజు వసూళ్లతో పోల్చితే రెండవ రోజు చాలా ఎక్కువగా వచ్చినట్లుగా తెలుస్తోంది. 70 శాతం ఆక్కుపెన్సీ రెండవ రోజు దక్కించుకున్నట్లుగా తెలుస్తోంది. చాలా థియేటర్లలో హౌస్ ఫుల్ అయినట్లుగా కూడా టాక్ వచ్చింది. మొత్తానికి బంగార్రాజు సినిమా మొదటి రోజు తో పోల్చితే రెండవ రోజు.. రెండవ రోజుతో పోల్చితే మూడవ రోజు వసూళ్లు అధికంగా ఉంటాయని ముందు నుండే కొందరు ఊహించారు.. ఊహించినట్లుగానే వసూళ్ళ బంగార్రాజు దక్కించుకుంటున్నాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

# సమంత ఇంత కష్టం అందుకోసమేనా?



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్య కాలంలో వర్కౌట్ వీడియోలను ఎక్కువగా షేర్ చేస్తూ ఉంది. సాధారణంగానే సమంత ఫిజిక్ పై ఎక్కువ శ్రద్దను కనబర్చుతూ ఉంటారు అనే టాక్ ఉంది. ఆమె అందం మరియు ఫిజిక్ కు ఖచ్చితంగా ఆమె రెగ్యులర్ వర్కౌట్స్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆమె అంతగా ఫిజిక్ మెయింటెన్ చేస్తారు కనుక బాలీవుడ్ లో కూడా ప్రస్తుతం వరుస ఆఫర్లు ఆమెకు వస్తున్నాయి. రెగ్యులర్ కంటే ఈమధ్య ఎక్కువగా వర్కౌట్స్ చేయడంకు ప్రధాన కారణం బాలీవుడ్ నుండి వచ్చిన ఒక వెబ్ సిరీస్ ఆఫర్ అంటూ మీడియా వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆమె ఇప్పటికే బాలీవుడ్ ప్రేక్షకులకు ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ తో దగ్గర అయ్యింది. ఇప్పుడు మరో వెబ్ సిరీస్ ను ఆమె చేసేందుకు సిద్దం అయ్యిందనే వార్తలు వస్తున్నాయి.హిందీలో అమెజాన్ వారు నిర్మించబోతున్న వెబ్ సిరీస్ కోసం సమంత కష్టపడుతున్నారు. వెబ్ సిరీస్ లో సమంత పాత్ర చాలా కీలకంగా ఉంటుందట. అంతే కాకుండా యాక్షన్ సన్నివేశాల్లో కూడా ఆమె కనిపించాల్సి ఉంటుందట. అందుకే ఈ వెబ్ సిరీస్ కోసం సమంత వర్కౌట్స్ ను చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఫిజిక్ స్ట్రాంగ్ గా ఉండేలా సమంత వర్కౌట్స్ చేస్తుంది కనుక విలన్ పాత్ర అయ్యి ఉంటుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆ వెబ్ సిరీస్ లో సమంత లుక్ ఏంటీ.. ఎలా కనిపించబోతుంది.. పాత్ర ఏంటీ అనే విషయమై క్లారిటీ రాలేదు... కాని ఖచ్చితంగా వెబ్ సిరీస్ లో ఆమె ఆకట్టుకునే విధంగా ఉంటుందని మాత్రం అంటున్నారు. ఇక సమంత ఇతర సినిమాల విషయానికి వస్తే తెలుగు లో ఈమె నటించిన శాకుంతలం ను పాన్ ఇండియా రేంజ్ లో విడుదల చేయడం కోసం వెయిట్ చేస్తున్నారు. గుణ శేఖర్ దర్శకత్వంలో రూపొందిన ఆ సినిమాకు సంబంధించిన విడుదల తేదీ త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసిన ఆ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఇదే సమయంలో సమంత యశోద అనే పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ఆ సినిమా షూటింగ్ చకచక జరుగుతోంది. తమిళంలో ఈమె నటించిన విఘ్నేష్ శివన్ సినిమా విడుదలకు సిద్దంగా ఉంది. త్వరలోనే అది కూడా విడుదల అయ్యే అవకాశం ఉంది.

# అఖండ మాస్ జాతర 45వ రోజు కూడా హౌస్ ఫుల్స్!




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్ గా మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన లేటెస్ట్ భారీ సినిమా "అఖండ" ఎంతటి విజయాన్ని నమోదు చేసిందో చూసాము. బాలయ్య మరియు బోయపాటి కాంబోలో వచ్చిన ఈ హ్యాట్రిక్ సినిమా ఈ హ్యాట్రిక్ కాంబోపై ఉన్న అంచనాలను మించి సెన్సేషనల్ హిట్ అయ్యింది. మరి గత డిసెంబర్ 2న రిలీజ్ అయ్యిన ఈ చిత్రం తెలుగు స్టేట్స్ సహా ఓవర్సీస్ లో కూడా భారీ వసూళ్లు అందుకొని బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. అక్కడ నుంచి అఖండ మాస్ జాతరగా పిలవబడ్డ ఈ చిత్ర విజయం ఇప్పుడు 45వ రోజుకి చేరుకున్నా అదే విధంగా కొనసాగడం విశేషం. మరి ఈ సంక్రాంతి కి కూడా అఖండ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో అనేక చోట్ల హౌస్ ఫుల్ బోర్డులు పడడంతో ట్రేడ్ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి మాత్రం అఖండ మ్యానియా మామూలుగా లేదని చెప్పాలి.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989